APTEL/25/A4660

ఆంధ్ర జనవాడు

తెలుగు దినపత్రిక

సంపుటి :01 సంచిక : 119 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/ గురువారం-07 - మే - 2026

ఆంధ్ర జనవాడు

ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా, మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176

తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ జై.. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు

- తమిళనాడులో విజయ్ పార్టీకి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్
- టీవీకేకు 108 సీట్లు రాగా, మెజార్టీకి మరో 10 సీట్లు అవసరం
- లౌకిక, స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకే తమ మద్దతన్న కార్తీ చిదంబరం
- తమకు మద్దతు ఇవ్వాలని టీవీకే అధికారికంగా లేఖ రాసిందని వెల్లడి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి మద్దతిచ్చి, ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా నిర్ణయించింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం బుధవారం ధ్రువీకరించారు. తమిళనాడు ప్రజలు లౌకిక మార్పును కోరుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. - మిగతా 2 లో

శబరిమల సెగ.. కేరళలో ఆ ఇద్దరు మంత్రుల ఓటమికి 'దేవస్వం' కారణమైందా?

- కేరళ ఎన్నికల్లో ఇద్దరు దేవస్వం శాఖ మంత్రుల ఓటమి
- విజయన్ ప్రభుత్వంలో పనిచేసిన కడకంపల్లి సురేంద్రన్, వీఎన్ వాసవన్ పరాజయం
- శబరిమల బంగారు కుంభకోణం ఆరోపణలను ప్రచారాస్త్రంగా వాడిన విపక్షాలు
- లెఫ్ట్ ఫ్రంట్ ఓటమిలో అయ్యప్ప ఆలయ వివాదం పాత్రపై రాజకీయ వర్గాల్లో చర్చ
- ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు శబరిమల అంశం కూడా ప్రభావం చూపిందన్న విశ్లేషణలు

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగలగా, ఇప్పుడు కీలకమైన ప్రశ్న రాజకీయ వర్గాలను తొలిచేస్తోంది. పినరయి విజయన్ ప్రభుత్వంలో రెండు దఫాలుగా దేవస్వం (దేవదాయ) శాఖను పర్యవేక్షించిన ఇద్దరు సీనియర్ మంత్రుల ఓటమికి శబరిమల వివాదానికి ఏమైనా సంబంధం ఉందా? అయ్యప్ప ఆలయ వ్యవహారాలు, దాని చుట్టూ అల్లుకున్న ఆరోపణలు వారి పరాజయాన్ని శాసించాయా..? - మిగతా 2 లో

రాజకీయ నాయకులకు డబుల్ ఫైన్.. హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు

- హెల్మెట్ లేని నేతలకు రెట్టింపు జరిమానా విధించాలని మంత్రి ఆదేశం
- అనకాపల్లి జిల్లాలో రోడ్డు భద్రత బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి అనిత
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టీకరణ
- హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు
- నియోజకవర్గంలో రోడ్డు ప్రమాద మరణాలపై ఆవేదన వ్యక్తం చేసిన అనిత

2లో

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు - 39 వేల ఉద్యోగాలు - ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలివే..

- సీఎం అధ్యక్షతన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం
- రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం
- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 39 వేల మందికి ఉద్యోగాలు
- గ్యాస్ పైప్‌లైన్ వంటి మౌలిక వసతుల విస్తరణపై కూడా దృష్టి పెట్టాలి
- అనుమతుల జారీ విషయంలో ఒక్కరోజు కూడా ఆలస్యం ఉండకూడు
- కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలి

రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో భారీ అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ ఎస్ఐపీబీ సమా వేశంలో రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలపగా, వీటి ద్వారా దాదాపు 39 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్క నున్నాయి. విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్‌తో పాటు శక్తి, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో విస్తృత ప్రాజెక్టులు ముం దుకు వచ్చాయి. అనుమతుల నుంచి ప్రారంభోత్సవం వరకు ప్రతి దశలో వేగం, పారదర్శకతతో ఏపీకి ప్రత్యేక బ్రాండ్ తీసుకురావాలని

ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి.. క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- శ్రీసిటీలో క్యారియర్ ఏసీల తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి
- రూ.1000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు.. 3000 మందికి ఉపాధి అవకాశాలు
- సీఎం చంద్రబాబు తన గదిని 17లేజ వద్ద ఉంచుతారని లోకేశ్ సరదా వ్యాఖ్య
- డేటా సెంటర్లను ఆకర్షించడమే కాదు, వాటి తయారీ వ్యవస్థనే నిర్మిస్తున్నామన్న లోకేశ్
- డేటా సెంటర్ల రంగంలో ఏపీ అగ్రగామిగా నిలుస్తుందని ధీమా

ఏపీని పారిశ్రామికంగా, సాంకేతికంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో ప్రపంచ ప్రసిద్ధ ఎయిర్ కండిషనర్ల తయారీ సంస్థ 'క్యారియర్ గ్లోబల్' యూనిట్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కోసం క్యారియర్ సంస్థ సుమారు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉపాధి, జీవనోపాధి అవకాశాలు లభించనున్నాయి.

2028 నాటికి 80% ఏసీలు ఏపీలోనే.. దేశానికి 'కూల్ క్యాపిటల్'గా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

- శ్రీసిటీలో ఇప్పటివరకు 70,000 ఉద్యోగాలు, వాటిలో 50శాతం మహిళలకే వచ్చాయని వ్యాఖ్య
- 2028 నాటికి దేశంలోని 80శాతం ఏసీలు ఏపీలోనే తయారీ లక్ష్యమన్న మంత్రి
- యువత కోసం మే చివరిలో 'నైపుణ్యం' పేరుతో ఏఐ ఆధారిత స్కిల్ పోర్టల్
- రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి
- ఏపీని దేశానికి 'కూల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్

2 లో

ఏపీని దేశంలోనే కీలక పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని, త్వరలోనే రాష్ట్రాన్ని 'భారతదేశపు కూల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దుతామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ప్రముఖ ఏసీ తయారీ సంస్థ 'క్యారియర్' యూనిట్ ఏర్పాటుకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశం : మోదీ

ద్వైపాక్షిక సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాలని భారత్, వియత్నాం నిర్ణయిం చాయి. ఆర్థిక, రక్షణ సహకారాన్ని మరింత విస్తరించాలని నిశ్చ యిం చాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం

రైతు సంగ్రామ సదస్సులో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేటీఆర్

- వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ రైతు సంగ్రామ సదస్సు
- కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ఒక నయవంచన అని వెల్లడి
- రైతుల సంక్షేమం కోసం రేవంత్ ఢిల్లీ నుంచి ఒక్క పైసా కూడా తీసుకురాలేదని విమర్శ

వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొని యాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు.

తొలి ఎన్నికల్లోనే టీవీకే సంచలనం... ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులతో విజయ్ వ్యూహం సక్సెస్

- తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే సత్తా చాటిన టీవీకే
- ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్న విజయ్ పార్టీ
- ఆరుగురు బ్రాహ్మణ అభ్యర్థులను నిలబెట్టిన సీమాన్ పార్టీ ప్రయోగం విఫలం
- 108 స్థానాలతో తమిళనాట అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే



తమిళనాడు రాజకీయాల్లో నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) తన తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే సంచలనం సృష్టించింది. ప్రధాన ద్రవిడ పార్టీలన్నీ దూరంగా పెట్టిన ఒక సాహ సోపేతమైన ప్రయోగానికి టీవీకే శ్రీకారం చుట్టిం ది. ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులను బరిలోకి దింపి ఆ పార్టీ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఫలిం చింది. మిగతా 2 లో

అలా చేస్తే కేసులు వాపస్ : మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన

- బాధితులకు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకుంటామన్న న్యాయవాది
- కానీ ఈ కేసులో ఆమె తప్పిం చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం
- మంగ్లీ, ఆమె సోదరుడిపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు మోదయ్యాయని వెల్లడి
- వీటికి వారు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న



మైక్రోఫైనాన్స్ కేసులో గాయని మంగ్లీపై న్యాయవాది సుబ్బారావు కీలక సూచన చేశారు. ఈ కేసులోని బాధితులకు మంగ్లీ, ఆమె సోదరుడు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకోవడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. మిగతా 2 లో

కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమగ్రంగా పూర్తి వివరాలు సమర్పించండి

భూసేకరణ, జరిగిన పని, చేయాల్సిన పని ఇలా అన్ని వివరాలు

- ఈ పనుల్లో 60 నుంచి 70 శాతం వరకు ఇప్పటికే పూర్తయ్యాయి.
- పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న అన్ని రకాల సమస్యలు నివేదికలో ఉండాలని స్పష్టం సీఎం
- ప్యాకేజీల వారీగా వివరాలు అందజేయాలని సీఎం సూచించినట్లు సమాచారం
- చెరువుల కెపాసిటీని పెంచి నీటిని సప్లై చేయడం తదితర ప్రతిపాదనలపై సమీక్షలో చర్చ
- మల్లన్నసాగర్ నుంచి లక్ష్యం మేరకు నీటిని ఇవ్వడం ఏ మాత్రం వీలుకాదు
- మరో రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తే మొత్తం పనులు పూర్తవుతాయని అధికారులు నివేదికలు
- గత అనుభవాలను చూసి కూడా మళ్లీ అలాగే వ్యవహరిస్తే అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం

అక్కడో పని ఇక్కడో పని చేపట్టడం కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో చేపట్టిన అన్ని ప్యాకేజీల వివరాలను సమగ్రంగా తయారు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు టీఎంసీ పనులతో సహా అన్నింటిలోనూ భూసేకరణ, జరిగిన పని, చేయాల్సిన పని ఇలా అన్ని వివరాలు ఉండాలని సూచించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మిగతా 2 లో

రఘురాం రాజన్‌తో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్.. తెలంగాణ అభివృద్ధికి కీలక సూచనలు

- మాజీ ఆర్‌బీఐ గవర్నర్ రఘురాం రాజన్‌తో సీఎం రేవంత్ భేటీ
- రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై కీలక చర్చ
- విద్యావ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ప్రధానంగా దృష్టి
- నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లను ప్రోత్సహించాలని రాజన్ సూచన

తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్‌తో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నిన్న జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మిగతా 2 లో

2028 నాటికి 80% ఏసీలు ఏపీలోనే..

దేశానికి 'కూల్ క్యాపిటల్'గా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి - ఆయన మాట్లా డుతూ, 2028 నాటికి భారత దేశానికి అవసరమైన 80 శాతం ఎయిర్ కండిషనర్లను (ఏసీ) ఏపీలోనే తయారు చేసే స్థాయికి ఎదుగుతామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీసిటీ సాధించిన ప్రగతిని వివరిస్తూ... "సుమారు 8,500 ఎకరాల్లో విస్తరించి ఉన్న శ్రీసిటీలో 31 దేశాలకు చెందిన 250 కంపెనీలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇక్కడి నుంచి ఏటా 6 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎగుమతులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 70,000 ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. అందులో 50 శాతం ఉద్యోగాలు మహిళలకు దక్కడం ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని లోకేశ్ తెలిపారు. ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ నుంచి ఫుడ్ ప్రాసెసింగ్ వరకు విభిన్న రంగాల్లో శ్రీసిటీ 'మేక్ ఇన్ ఇండియా', 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్'కు ప్రతీకగా నిలుస్తోందని, క్యారియర్ రాకతో ఈ ప్రగతి ప్రస్థానంలో మరో మైలురాయి చేరిందని ఆయన పేర్కొన్నారు. ఏపీని ఏసీ తయారీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంపై మాట్లాడుతూ.. "ఇప్పటికే 9 ప్రముఖ ఏసీ తయారీ కంపెనీలు, 30కి పైగా అనుబంధ పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయి. ఈ ఎకోసిస్టమ్‌లో సుమారు రూ. 12,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 2027 నాటికి దేశంలోని 60% ఏసీలను ఇక్కడే తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పుడు క్యారియర్ రాకతో 2028 నాటికి 80% లక్ష్యాన్ని చేరుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి క్లస్టర్ ఆధారిత వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు మంత్రి వివరించారు. "భవిష్యత్తు మొత్తం ఎకోసిస్టమ్స్, క్లస్టర్లదే. ఒక ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకులు, పరికరాల నుంచి పూర్తిస్థాయి తయారీ వరకు ఒకేచోట ఉండేలా వర్టికల్ ఇంటిగ్రేషన్‌తో పాటు, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ వంటి అంశాలతో హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌పైనా దృష్టి సారించాం" అని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఏసీ క్లస్టర్, గ్లాస్ క్లస్టర్, స్పేస్ సిటీ, పునరుత్పాదక ఇంధన క్లస్టర్, డేటా సెంటర్ క్లస్టర్ వంటివి వీటిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న మరో కీలక నిర్ణయాన్ని లోకేశ్ ప్రకటించారు. "యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఒక సంభాషణ ఆధారిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్కిల్ అసెస్‌మెంట్ పోర్టల్‌ను ఈ మే నెలాఖరులోగా ప్రారంభిస్తున్నాం" అని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమగ్రంగా పూర్తి వివరాలు సమర్పించండి

మొదటిపేజీ తరువాయి - శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి ఉమ్మడి నిజామాబాద్‌కు నీటిని మళ్లించే 21, 22 ప్యాకేజీల పనుల గురించి ఇటీవల సీఎం సమీక్షించారు. మాసాని, మంచిప్ప చెరువుల సామర్థ్యం పెంచడానికి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు, మళ్లీ రద్దు చేయడం, కొత్తగా ఐదు టీఎంసీలతో చెరువుల కెపాసిటీని పెంచి నీటిని సప్లై చేయడం తదితర ప్రతిపాదనలపై సమీక్షలో చర్చకు వచ్చాయి. 0.2 టీఎంసీ సామర్థ్యం గల చెరువు నుంచి ఐదు టీఎంసీల నీటిని ఎలా ఇవ్వగలరని, పనులు చేపట్టడం, తర్వాత సమస్యలు రావడం కాకుండా అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మల్లన్నసాగర్ వరకు చేపట్టిన అదనపు టీఎంసీ పనులు కూడా ఆగిపోయాయి.

ఈ పనులు పూర్తయితే గానీ మల్లన్నసాగర్ నుంచి లక్ష్యం మేరకు నీటిని ఇవ్వడం ఏ మాత్రం వీలుకాదు. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ తాగునీటికి, మూసీ పునరుజ్జీవనానికి 20 టీఎంసీల వినియోగంతో పనులను చేపట్టారు. ఈ పనులు ప్రారంభమై వేగంగా జరుగుతున్నాయి. రెండేళ్లలో వీటిని పూర్తి చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకొంది. ఈ నీటి మళ్లింపు పథకం పూర్తయి ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్‌కు అదనపు టీఎంసీ నీటిని మళ్లించే పనులు పూర్తికాకుంటే సమస్య ఉత్పన్నం కావడం తథ్యం. ఈ పనుల్లో 60 నుంచి 70 శాతం వరకు ఇప్పటికే పూర్తయ్యాయి. సర్జ్‌పూల్‌లు, పంపుహౌస్‌లు, డెలివరీ సిస్టర్న్ లాంటి పనులు 80 నుంచి 90 శాతం జరగగా మరో రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తే మొత్తం పనులు పూర్తవుతాయని అధికారులు నివేదికలు సమర్పించారు. ప్యాకేజీల వారీగా వివరాలు అందజేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. చేయాల్సిన పని, ఇప్పటివరకు జరిగిన పని, భూసేకరణ ఇంకా ఎంత చేయాలి

పెండింగ్ బిల్లుల మొత్తం ఎంత ఉన్నాయి, ప్రస్తుతం పనులు పూర్తి చేయాలంటే వాస్తవంగా ఎంత బడ్జెట్ అవసరం ఇలా అన్ని వివరాలను సమగ్రంగా వారం రోజుల్లో అందజేయాలని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న అన్ని రకాల సమస్యలు నివేదికలో ఉండాలని స్పష్టం సీఎం చేసినట్లు తెలిసింది. దీంతో పాటు మల్లన్నసాగర్ దిగువన ఆయకట్టుకు నీటిని సరఫరా చేసే పనులు, కాలువల పనులు, రిజర్వాయర్ల నిర్మాణం ఇలా అన్ని వివరాలను అందజేయాలని సూచించడంతో ఈ వివరాల తయారీలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు.

ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు ప్రాణహిత నది నీటిని మళ్లించే పథకం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీటిపారుదల శాఖ అధికారులు మరోసారి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మాణ స్థలం, పూర్తి స్థాయి నీటిమట్టం 150 మీటర్లు లేదా 149 మీటర్లు ఇలా పలు అంశాలపై సోమవారం క్యాబినెట్ సమావేశానికి ముందుగా కన్సల్టెన్సీ సంస్థ, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చ జరగ్గా, నిర్మాణ స్థలాన్ని పరిశీలించారా? అని సీఎం ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించకుండా చెప్పొద్దని, గాలిలో మేడలు కట్టొద్దని, గత అనుభవాలను చూసి కూడా మళ్లీ అలాగే వ్యవహరిస్తే ఎలా అని కొంతమంది అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తుది నిర్ణయం తీసుకొని ఇప్పుడు పని ప్రారంభించగలమా? అని ప్రశ్నించగా పర్యావరణ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు ఆయనకు తెలిపారు. ఇప్పటివరకు ఏం చేశారని, పని ప్రారంభించడానికి ముందు అవసరమైన ప్రక్రియ పూర్తి చేయకుంటే పనుల్లో తీవ్ర జాప్యం జరిగి

రైతు సంగ్రామ సదస్సులో

కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి - నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్‌ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించలేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపించారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

మొదటిపేజీ తరువాయి - ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 25 ప్రాజెక్టులకు సంబంధించిన భారీ పెట్టుబడులకు కీలక నిర్ణయాలు తీసుకుంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ప్రతిపాదనలు ఒప్పం దాలుగా, ఒప్పందాలు నేలమీద పెట్టుబడులుగా మారాల్సిందేనని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

అను మతుల జారీ విషయంలో ఒక్కరోజు కూడా ఆలస్యం ఉండకూడదని, పరిశ్రమలు త్వరితగతిన స్థాపన దశకు చేరుకునేలా సమన్వయం అవ సరమని స్పష్టం చేశారు. ఎంఎస్‌ఎంఈలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం, "వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్" లక్ష్యాన్ని సాధిం చడంలో వాటి పాత్ర కీలకమని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తు లకు విలువ జోడింపు, గ్యాస్ పైప్‌లైన్ వంటి మౌలిక వసతుల విస్తరణపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టు బడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారా లని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకు స్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దిష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. నంద్యాలలో క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ రూ.155 కోట్లతో 40 ఉద్యోగాలు, అనంతపురంలో క్లీన్ ఎనర్జీ హైబ్రిడ్ ట్వెల్వ్, థర్టీన్ సంస్థలు చెరో రూ.779 కోట్లతో 125 ఉద్యోగాలు కల్పించనున్నాయి. కడపలో అదానీ హైడ్రో ఎనర్జీ ఎలెవన్ రూ.12,297 కోట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌తో 3375 మందికి ఉపాధి, తిరుపతిలో యమాన్కో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్లతో 5820 ఉద్యోగాలు అందిస్తుంది. విజయనగరంలో అమృత శ్రీ బయో సీఎన్‌జీ రూ.89 కోట్లతో 402 ఉద్యోగాలు, నెల్లూరులో బాలాజీ బయోఎనర్జీ రూ.59 కోట్లతో 335 ఉద్యోగాలు, ఏలూరులో హెచ్‌పీసీఎల్ గ్రీన్ ఎనర్జీ రూ.100 కోట్లతో 150 ఉద్యోగాలు, తిరుపతిలో ఎనర్జియా బయోఫ్యూయల్స్ రూ.59 కోట్లతో 335 ఉద్యోగాలు, తూర్పుగోదావరిలో విభా బయోఫ్యూయల్స్ రూ.67 కోట్లతో 110 ఉద్యోగాలు, ఎన్టీఆర్ జిల్లాలో ఐఒసీ జీపీఎస్ రూ.120 కోట్లతో 200 ఉద్యోగాలు, పలనాడులో డెల్టా బయోగ్యాస్ రూ.100 కోట్లతో 750 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని దిశానిర్దేశం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు. ఐటీ, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లోనూ కీలక పెట్టుబడులకు ఆమోదం లభించింది. తిరుపతిలో క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ రూ.863 కోట్లతో 721 ఉద్యోగాలు, అమరావతిలో ఎన్‌ఎస్టీఎల్ క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్లతో 20 ఉద్యోగాలు కల్పించనున్నాయి. అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో స్నేహా ఫార్మ్స్ రూ.277.94 కోట్లతో 435 ఉద్యోగాలు, కర్నూలులో గ్రిడోన్ ఎనర్జీ రూ.3149 కోట్లతో 320 ఉద్యోగాలు, శ్రీసిటీలో అపోలో టైర్స్ రూ.6100 కోట్లతో 1000 ఉద్యోగాలు, నెల్లూరులో ఇఫ్కో సెజ్‌లో ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్ రూ.3153 కోట్లతో 172 ఉద్యోగాలు, తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ రూ.2508 కోట్లతో 3 వేల ఉద్యోగాలు సృష్టించనున్నాయి. పల్నాడులో చెట్టినాడ్ సిమెంట్స్ రూ.1340 కోట్లతో 360 ఉద్యోగాలు, కాకినాడలో ఏఏకే సౌత్ ఈస్ట్ ఇండియా రూ.171.52 కోట్లతో 102 ఉద్యోగాలు, గుంటూరులో ఐటీసీ రూ.51.65 కోట్లతో 50 ఉద్యోగాలు, తిరుపతిలో హ్యాంగ్యో ఐస్‌క్రీమ్స్ రూ.74.49 కోట్లతో 110 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఈ సమగ్ర పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురానున్నాయి. పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో, ఎంఎస్‌ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్‌ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని చంద్రబాబు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలన్నారు. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

రాజకీయ నాయకులకు డబుల్ ఫైన్..

హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి - ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ట్రాఫిక్ నిబంధనల అమలుపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ నాయకులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రెట్టింపు జరిమానా విధించాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రత విషయంలో ఎవరికీ మినహాయింపులు ఉండవని, నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను అరికట్టగలమని ఆమె స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లాలో 'సురక్షిత రోడ్లు.. సురక్షిత జీవితం' నినాదంతో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అడ్డరోడ్డు నుంచి నక్కపల్లి వరకు జరిగిన ఈ బైక్ ర్యాలీలో మంత్రి అనిత మాట్లాడుతూ.. "లక్షల రూపాయలు పెట్టి బైక్ కొనేవారు, ప్రాణాలను కాపాడే వెయ్యి రూపాయల హెల్మెట్‌ను కొని ధరించడానికి ఎందుకు ఆలోచిస్తున్నారు? ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారు. ప్రాణం విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాలి" అని అన్నారు. ఈ సందర్భంగా తన పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను గుర్తుచేసుకుని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు. మన నియోజకవర్గంలో ఒకే నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేశాయి. ఇకనైనా మేల్కొని 'హెల్మెట్ ధరిద్దాం-సురక్షితంగా పయనిద్దాం' అనే నినాదాన్ని పాటిద్దాం. మన ప్రాణాలను, మన కుటుంబాల భవిష్యత్తును కాపాడుకుందాం" అని అనిత పిలుపునిచ్చారు. ర్యాలీలో భాగంగా ఆమె పలువురు వాహనదారులకు స్వయంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరారు.

తొలి ఎన్నికల్లోనే టీవీకే సంచలనం...

ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులతో విజయ్ వ్యూహం సక్సెస్

మొదటిపేజీ తరువాయి - మైలాపూర్ నుంచి పార్టీ కోశాధికారి వెంకటరామన్, శ్రీరంగం నుంచి రమేశ్ అనే ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులను టీవీకే నిలబెట్టగా, వారిద్దరూ తమ తమ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించారు. దీంతో వీరిద్దరు కొత్త అసెంబ్లీలో బ్రాహ్మణ ప్రతినిధులుగా నిలిచారు. తమిళ రాజకీయాల్లో ఇది ఒక ముఖ్యమైన ఘట్టంగా చెప్పవచ్చు. దాదాపు 35 ఏళ్లలో తొలిసారిగా డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్, బీజేపీ వంటి ప్రధాన పార్టీలు ఒక్క బ్రాహ్మణ అభ్యర్థికి కూడా టికెట్ కేటాయించలేదు. దశాబ్దాలుగా ఈ వర్గం ప్రాతినిధ్యం తగ్గుతూ వస్తున్నా, ప్రధాన పార్టీల జాబితా నుంచి పూర్తిగా కనుమరుగు కావడం ఇదే మొదటిసారి. ద్రవిడ రాజకీయాల్లో సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల ప్రాతినిధ్యానికే పెద్దపీట వేస్తున్న తరుణంలో టీవీకే వ్యూహం కొత్త చర్చకు దారితీసింది. ఆసక్తికరంగా సీమాన్ నేతృత్వంలోని నామ్ తమిళర్ కట్చి (ఎన్‌టీకే) కూడా ఈ ప్రయోగాన్ని అనుకరించే ప్రయత్నం చేసింది. బ్రాహ్మణ జనాభా అధికంగా ఉండే టి.నగర్, మైలాపూర్, సైదాపేట్, అలందూర్ వంటి నియోజకవర్గాల్లో ఏకంగా ఆరుగురు బ్రాహ్మణ అభ్యర్థులను నిలబెట్టింది. అయితే, ఎన్‌టీకే ప్రయోగం పూర్తిగా విఫలమైంది. వారి ఆరుగురు అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. కేవలం ఒక వర్గం వారిని నిలబెట్టినంత మాత్రాన ఎన్నికల్లో గెలవలేరని ఇది స్పష్టం చేస్తోంది. ఈ కుల సమీకరణాలకు అతీతంగా మొత్తం ఎన్నికల ఫలితాల్లో టీవీకే తన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. సుమారు 108 స్థానాల్లో గెలుపొంది, అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. వ్యూహాత్మకంగా కొద్దిమందికే అవకాశమిచ్చిన టీవీకే వ్యూహం ఫలించగా, అదే బాటలో వెళ్లిన ఎన్‌టీకే విఫలం కావడం తమిళ రాజకీయాల్లో కొత్త సమీకరణాలను సూచిస్తోంది.

తమిళనాడులో విజయ్ పార్టీకి

కాంగ్రెస్ జై.. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు

మొదటిపేజీ తరువాయి - ఏఎన్ఐ వార్తా సంస్థతో కార్తీ చిదంబరం మాట్లాడుతూ... "టీవీకే నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతివ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. టీవీకే 108 స్థానాలు గెలుచుకుంది. తమిళనాడు ప్రజలు ఆ పార్టీ నాయకత్వంలోనే ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. మెజార్టీకి అవసరమైన సంఖ్యాబలాన్ని సమకూర్చుకోవడానికి టీవీకే అధికారికంగా కాంగ్రెస్ పార్టీని సంప్రదించింది. దీనిపై మా పార్టీలోని అన్ని వేదికల్లో చర్చించి, ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని తీర్మానించాం. ప్రజలు కేవలం మార్పునే కాదు, లౌకిక ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. అందుకే తమిళనాడులో ఒక స్థిరమైన, లౌకిక ప్రభుత్వం ఏర్పడటానికి మేము సహాయం చేస్తున్నాము" అని వివరించారు. అంతకుముందు టీవీకే, కాంగ్రెస్ మధ్య పొత్తుపై ఊహాగానాలు రాగా, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి గిరీష్ చోడంకర్ దీనిపై స్పష్టతనిచ్చారు. మద్దతు కోరుతూ టీవీకే తమ పార్టీకి లేఖ రాసిందని, దానిపై ఢిల్లీలోని అధిష్ఠానం చర్చించిందని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేతలు, నూతన ఎమ్మెల్యేలతో కలిసి నిర్వహించే మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన చెప్పారు. "మా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు టీవీకే లేఖ ఇచ్చింది. దీనిపై నిన్న ఢిల్లీలో చర్చ జరిగింది. తదుపరి కార్యాచరణను ఉదయం 11 గంటలకు సత్యమూర్తి భవన్‌లో తెలియజేస్తాం" అని చోడంకర్ పేర్కొన్నారు. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. టీవీకే 108 స్థానాల్లో గెలుపొంది మెజార్టీకి 10 సీట్ల దూరంలో నిలిచింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మద్దతుతో పాటు లెఫ్ట్ ఫ్రంట్ వంటి ఇతర చిన్న పార్టీలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకే సిద్ధమవుతోంది.

ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి..

క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... క్యారియర్ కేవలం ఒక కంపెనీ కాదని, ప్రపంచ శీతలీకరణ సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మార్గదర్శి అని ప్రశంసించారు. తన జీవితంలో కొనుగోలు చేసిన మొట్టమొదటి ఏసీ కూడా క్యారియర్ బ్రాండ్‌దేనని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, సీఎం చంద్రబాబు నాయుడు తన గదిని ఎప్పుడూ 17 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లగా ఉంచుకోవడానికి ఇష్టపడతారని, ఇప్పుడు ఆ గదిలో కూడా క్యారియర్ ఏసీనే ఉందని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో సభలో నవ్వులు పూశాయి.

డేటా సెంటర్ల తయారీ హబ్‌గా ఏపీ

అనంతరం మంత్రి లోకేశ్ రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలపై తన దార్శనికతను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం డేటా సెంటర్లను ఆకర్షించే రాష్ట్రంగా కాకుండా వాటికి అవసరమైన పూర్తి తయారీ పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించే హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "మేం కేవలం డేటా సెంటర్లను నిర్మించడం లేదు, వాటికి అవసరమైన పూర్తి వ్యవస్థను ఇక్కడే నిర్మిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తీవ్రమైన పోటీ నెలకొని ఉందని, ఈ రేసులో ఏపీ ముందు వరుసలో నిలుస్తుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. డేటా సెంటర్లకు అత్యాధునిక కూలింగ్ సిస్టమ్స్, అధిక సామర్థ్యం గల చిల్లర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్, ప్రెసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటివి అత్యంత కీలకమని, వీటికి అవసరమైన బలమైన సహాయక పర్యావరణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించామని వివరించారు. ఈ బృహత్తర లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను, శ్రీసిటీని ఎంచుకున్నందుకు క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్‌కు ఆయన స్వాగతం పలికారు. ఈ పెట్టుబడి రాష్ట్ర డిజిటల్, పారిశ్రామిక అభివృద్ధిని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. క్యారియర్ వంటి సంస్థల రాకతో, డేటా సెంటర్లకు అవసరమైన కీలక పరికరాల తయారీ స్థానికంగానే జరిగి, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంటుందని మంత్రి లోకేశ్ తెలిపారు.

అలా చేస్తే కేసులు వాపస్ : మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన

మొదటిపేజీ తరువాయి - మైక్రోఫైనాన్స్ కేసులో మంగ్లీ ప్రతిసారి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగ్లీతో పాటు ఆమె సోదరుడు శివపై గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండలలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులకు సంబంధించి వారు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మైక్రోఫైనాన్స్ కేసులో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని తాము డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసినట్లు తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామని అన్నారు. బాధితులకు న్యాయం జరగాలని ఆయన తెలిపారు. మైక్రోఫైనాన్స్ పేరిట అధిక లాభాలు వస్తాయని నమ్మించి మంగ్లీ, ఆమె సోదరుడు సహా మరికొంతమంది కోట్లాది రూపాయల మోసగించారని పలువురు బాధితులు సికింద్రాబాద్‌కు చెందిన న్యాయవాది సుబ్బారావును కలిశారు. ఈ విషయం తెలుసుకోవడానికి సుబ్బారావు సంప్రదించగా, మంగ్లీ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మరోవైపు, తనపై దుష్ప్రచారం చేసి సుబ్బారావు ప్రాచుర్యం పొందాలనుకుంటున్నారని మంగ్లీ న్యాయవాది సుబ్బారావుపై అదే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శబరిమల సెగ..

కేరళలో ఆ ఇద్దరు మంత్రుల ఓటమికి 'దేవస్వం' కారణమైందా?



మొదటిపేజీ తరువాయి - అనే దానిపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో సీపీఐ(ఎం) సీనియర్ నేతలు, మంత్రులుగా పనిచేసిన కడకంపల్లి సురేంద్రన్, వీఎన్ వాసవన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. 2016-21 మధ్య లెఫ్ట్ ప్రభుత్వంలో దేవస్వం మంత్రిగా పనిచేసిన సురేంద్రన్, కాజకూటం నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. అయితే, బీజేపీ సీనియర్ నేత వి. మురళీధరన్ చేతిలో ఆయన ఓడిపోయారు. అలాగే, 2021-26 మధ్య దేవస్వం శాఖను చూసిన వాసవన్, తన సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నాటకం సురేశ్ చేతిలో పరాజయం చవిచూశారు. ఈ ఓటముల వెనుక ప్రభుత్వ వ్యతిరేకత, స్థానిక సమీకరణాలు ఉన్నప్పటికీ, శబరిమల అంశం ప్రచారంలో ప్రధానంగా నిలిచింది. ముఖ్యంగా 'శబరిమల బంగారు కుంభకోణం' ఆరోపణలను కాంగ్రెస్, బీజేపీలు తమ ప్రచారాస్త్రంగా మార్చుకున్నాయి. ఈ ఇద్దరు మంత్రులనే కాకుండా మొత్తం లెఫ్ట్ ప్రభుత్వంపైనే విమర్శలు ఎక్కుపెట్టాయి. ఆలయ వ్యవహారాల నిర్వహణలో ప్రభుత్వ వైఖరిపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మలచుకోవడంలో విపక్షాలు సఫల మయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కేరళలో శబరిమల కేవలం ఒక పుణ్యక్షేత్రం కాదు, అదొక సున్నితమైన భావోద్వేగ, రాజకీయ అంశం. అయ్యప్ప ఆలయానికి సంబంధించిన ఏ చిన్న వివాదమైనా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ ఎన్నికల్లో ఆ నమ్మకాన్ని, సెంటిమెంట్‌ను విపక్షాలు బలంగా ఉపయోగించుకున్నాయి. దేవస్వం శాఖతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఇద్దరు మంత్రులు ఒకేసారి ఓడిపోవడం యాదృచ్ఛికమా? లేక శబరిమల వివాదాల ప్రభావమా? అనేదానికి స్పష్టమైన సమాధానం చెప్పలేకపోయినా, ఈ పరిణామం లెఫ్ట్ ఫ్రంట్‌కు ఇబ్బందికర ప్రశ్నలను మిగిల్చింది. విశ్వాసం, పాలన ముడిపడి ఉన్న కేరళ రాజకీయాల్లో నమ్మకాలకు సంబంధించిన అంశాలు ఎన్నికల ఫలితాలను ఎంతగా ప్రభావితం చేస్తాయో ఈ తీర్పు స్పష్టం చేస్తోంది.

రఘురాం రాజన్‌తో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్..

తెలంగాణ అభివృద్ధికి కీలక సూచనలు

మొదటిపేజీ తరువాయి - రఘురాం రాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా రఘురాం రాజన్ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరగాలంటే యువతలో నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించాలంటే ప్రభుత్వం అనుసరించే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలు కీలకం అవుతాయని తెలిపారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడం, మానవ వనరుల అభివృద్ధికి పౌష్టికాహార లోపాన్ని అధిగమించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. తమిళనాడు తరహా పారిశ్రామిక విధానం అనుసరిస్తే మరిన్ని పెట్టుబడులు ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విద్యావ్యవస్థలో పాఠశాల స్థాయి నుంచి ఉన్నత, సాంకేతిక, వైద్య విద్య వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ప్రవేశపెట్టేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలనుకుంటున్నామని, దీనికి సంబంధించి మార్గనిర్దేశం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి.. రఘురాం రాజన్‌ను కోరారు. రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ఏటీసీ) అభివృద్ధి చేసే ప్రణాళికలను సీఎం వివరించారు. చర్చల అనంతరం, రాబోయే మూడు, నాలుగు నెలల్లో హైదరాబాద్‌ను సందర్శిస్తానని రఘురాం రాజన్ తెలిపారు.

'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశం : మోదీ



మొదటిపేజీ తరువాయి - సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్న అవగాహనకు వచ్చాయి. భారత పర్యటనకు వచ్చిన వియత్నాం అధ్యక్షుడు టో లాం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త సమావేశంలో మోదీ ప్రసంగించారు. భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వియత్నాం సహకారంతో ఆసియాన్ దేశాలతో భారత్ సంబంధాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు కోసం వియత్నాంతో కలిసి భారత్ పని చేస్తుందని తెలిపారు. ఆర్థిక అనుసంధానతను పెంపొందించేందుకు రెండు దేశాల కేంద్ర బ్యాంకుల మధ్య సహకారాన్ని బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు మోదీ వెల్లడించారు. ఇందులో భాగంగా యూపీఐ వ్యవస్థను వియత్నాం ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో త్వరలో అనుసంధానం చేయనున్నట్లు ప్రధాని వివరించారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 25 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ తెలిపారు. ఇరు దేశాల మధ్య భద్రత సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు వియత్నాం అధ్యక్షుడు టో లాం తెలిపారు.

సంపాదకీయం

ఫలించిన బెంగాల్ నిరీక్షణ

'నేను రాజీనామా చేయను. నాపై గెలిచింది బీజేపీ కాదు, ఎన్నికల కమిషన్' అని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. బెంగాలీ అస్తిత్వం పేరిట మమత, ఆమె అనుయాయులు ఉధృతంగా నిర్వహించిన ప్రచారం, గ్రామాలపై తృణమూల్‌కు ఉన్న పట్టు మూలంగా టీఎంసీ కొద్దిపాటి మెజారిటీతోనైనా గెలుస్తుందని అనేకమంది ఊహించారు. సగానికిపైగా నియోజకవర్గాల్లో ముస్లిం ఆధిపత్యం ఉన్నందువల్ల ఆమె విజయానికి అవరోధాలు లేవని పలువురు విశ్వసించారు. అయితే వీటన్నింటినీ అధిగమించి పశ్చిమ బెంగాల్‌ను భారతీయ జనతా పార్టీ గెలుచుకున్న తీరు స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత కీలకమైన ఘట్టంగా అభివర్ణించడానికి సందేహించనక్కర్లేదు. 'బెంగాల్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశంతో భారతదేశంలో బానిసత్వం ప్రారంభమైంది. ఇప్పుడా బానిసత్వం పోయి, జాతీయవాదం వెల్లువెత్తింద'ని బీజేపీ నాయకుడు ఒకరు అన్నారు. నిజానికి బెంగాల్ సామాజిక, చారిత్రక నేపథ్యం, ఆ రాష్ట్రంలో ఉన్న సున్నితమైన మత, సాంస్కృతిక వాతావరణం దృష్ట్యా భారతీయ జనతా పార్టీ ఆ రాష్ట్రంలో ప్రవేశించేందుకు ఇంత కష్టపడనక్కర్లేదు. బెంగాల్ మత రాజకీయాలకు ఎప్పుడూ అతీతం కాదు. 1905లో హిందూ జనాభా ఎక్కువగా ఉన్న బెంగాల్ పశ్చిమ ప్రాంతాలను, ముస్లింలు అధికంగా ఉన్న బెంగాల్ తూర్పు ప్రాంతాలు, అస్సాంను వేరు చేస్తూ బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ కర్జన్ తీసుకున్న నిర్ణయం స్వదేశీ ఉద్యమానికి దారితీసింది. ప్లాసీ యుద్ధంలో బెంగాల్ చివరి నవాబును బ్రిటిష్ వారు ఓడించక ముందు నుంచే హిందూ ముస్లింల మధ్య సామాజిక ఘర్షణలు జరిగాయి. స్వాతంత్ర్యోద్యమంలో బెంగాల్ జాతీయవాదం కీలక ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. బెంగాల్ చైతన్యశీలతపై కీలక ప్రభావం చూపిన రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, బంకించంద్ర ఛటర్జీ బెంగాల్‌లో పెల్లుబికిన నూతన జాతీయవాదానికి కారకులయ్యారు. బెంగాల్ యువతే ఎప్పుడో ఒకప్పుడు భారత్‌కు ఆధ్యాత్మిక మహోన్నతిని సాధిస్తుందని వివేకానందుడు విశ్వసించారు. బంకించంద్ర ఛటర్జీ బెంగాల్‌లోని శాక్తేయవాదాన్ని, వైష్ణవ ధర్మాన్ని సమ్మిళితం చేసి, దేశభక్తి భావాలను పురిగొల్పేందుకు ఉపయోగించుకున్నారు. ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా సాధువులు తిరుగుబాటు చేసిన వైనాన్ని ఆయన తన నవల 'ఆనంద్ మఠ్'లో అభివర్ణించారు. స్వదేశీ స్ఫూర్తి బెంగాల్‌లోనే ప్రారంభమై దేశమంతటా విస్తరించిందని, అందుకు కర్జన్ చేపట్టిన విభజనే కారణమని గాంధీజీ దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన తర్వాత ఒక వ్యాసంలో రాశారు. గాంధీజీ నాయకత్వానికి, కాంగ్రెస్ పనితీరుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది తొలుత బెంగాలీ జాతీయవాదులే. అరబిందోఘోష్, చిత్తరంజన్‌దాస్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరిలో ప్రముఖులు. స్థూలంగా చెప్పాలంటే జాతీయవాదం, హిందూయిజం, ముస్లిం వ్యతిరేకత బెంగాల్ రాజకీయాల్లో అంతర్లీనంగా సాగాయి. 1946లో దేశ విభజన వాతావరణం నెలకొన్న సమయంలో హుసేన్ షహీద్ సుహ్రావర్దీ హయాంలో జరిగిన హింసాకాండ, నౌఖాలీ అల్లర్లు చరిత్ర పుటల్లో కల్లోల ఘటనలుగా మిగిలిపోయాయి. కలకత్తాలో హిందువుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించిన హిందూ మహాసభ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశంలో తొలి హిందూవాద పార్టీ జనసంఘ్‌ను స్థాపించారు. ఆయన కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని తీవ్రంగా వ్యతిరేకించారు ఇంత సానుకూల వాతావరణం ఉన్నప్పటికీ.. ఆవిర్భవించిన నాలుగున్నర దశాబ్దాలకు గానీ, మోదీ అధికారంలోకి వచ్చిన పన్నెండు సంవత్సరాలకు గానీ పశ్చిమ బెంగాల్‌లో జయపతాకను బీజేపీ ఎగురవేయలేకపోయింది. భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవం ప్రారంభమయింది బెంగాల్‌లో. దేశంలో సంఘ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది కూడా బెంగాలే. దేశమంతటా విస్తరించిన మావోయిజం బెంగాల్‌లోనే ప్రభవించింది. బెంగాల్‌లోనే వామపక్ష శక్తులు మూడు దశాబ్దాలు రాజ్యమేలి ఇప్పుడు ఉనికికోసం పోరాడుతున్నాయి. బెంగాల్‌లోనే దీదీ పాలన దశాబ్దంన్నర పాటూ సాగింది. గడచిన శతాబ్దంలో బెంగాల్ ఉదారవాద, స్వేచ్ఛావాద లౌకిక శక్తులకు, పలు భావాల సంఘర్షణకు, చైతన్యానికి ప్రతీకగా మారింది. రవీంద్రుడు మొదలు ఎందరో కళాకారులు, రచయితలు, గొప్ప సినీ దర్శకులు, నటులు, గాయకులు వంగభూమిలో ఉద్భవించారు. మరి ఇలాంటి బెంగాల్‌లో ఇప్పుడు భారతీయ జనతా పార్టీ ప్రభంజనం వీయడానికి కారణాలు ఏమిటి? సీపీఐ(ఎం) మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అంగీకరించినట్లు.. వామపక్ష కార్యకర్తలే బీజేపీకి ఓటు వేసే వాతావరణం గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బెంగాల్‌లో ప్రవేశించింది. బెంగాల్ తన మూలాలను వెతుక్కుందా? తన అస్తిత్వాన్ని జాతీయవాదంలో భాగం చేసిందా? ఏమైనా, దేశ చరిత్రలో సంభవించిన అనేక మహోన్నత సంఘటనలకు కేంద్రంగా ఉన్న బెంగాల్‌లో జరిగిన ఈ రాజకీయ పెను మార్పునకు అంతర్లీన కారణాలు ఉండితీరతాయి. చరిత్రలో చోదకశక్తులు లేకపోతే ఏ భావనలూ భౌతిక శక్తిగా మారి పెల్లుబికే అవకాశాలుండవు. ఇప్పుడు బెంగాల్‌లో అదే జరిగిందని, అక్కడ జనం తమకోసం చేస్తున్న నిరీక్షణ ముగిసిందని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. బీజేపీ నేతలు చరిత్ర చేసిన పాత గాయాలను రేపి, ప్రజల్లో హిందూత్వ భావనలను రేకెత్తించడంలో సిద్ధహస్తులు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విస్తృత కార్యకలాపాలు సరైన సమయంలో ఆజ్యం పోసేందుకు ప్రాతిపదిక కల్పిస్తాయి. ఏమైనా, నిద్రాణమైన బెంగాల్ ఆత్మ మళ్లీ మేల్కొంది. ఈ ఆవాహన ఏ పరిణామాలకు దారితీయనున్నదో ఇప్పుడే చెప్పడం కష్టం. బెంగాల్‌లో చొరబాటుదారుల వల్ల హిందువుల అస్తిత్వానికి నష్టమని, ముస్లింలకు మమతా బెనర్జీ ఇస్తున్న ప్రాధాన్యం

మార్గదర్శకాలు కావాలిప్పుడు!



ఇటీవల సుప్రీంకోర్టు కొన్ని ప్రత్యేక సందర్భాల్లో 24 వారాల తరవాత కూడా గర్భస్రావానికి అనుమతిస్తూ, ఆ మేరకు చట్టంలోనూ మార్పులు తీసుకురావాలని కేంద్రానికి సూచించింది. భ్రూణ లోపాలు, అత్యాచారం వంటి హేయ ఘటనల్లో అవాంఛిత గర్భాలకు సంబంధించి కోర్టు మానవీయంగా స్పందిస్తూ న్యాయనిర్ణయం చేసింది. కానీ వైద్యులూ బాధితులూ నైతికంగా, మానసికంగా తీవ్ర సంఘర్షణకు లోనయ్యే సున్నిత విషయమిది. కాబట్టి, ఇలాంటి సందర్భాల్లో ఎలా వ్యవహరించాలో వైద్య నిపుణులు, పౌర సమాజం, ప్రభుత్వం ఆలోచించి తగిన మార్గదర్శకాలను రూపొందించాల్సిన అవసరముంది. దేశంలోని మహిళలు, బాలికలు అవాంఛిత గర్భాన్ని తొలగించుకోవడానికీ; ముఖ్యంగా అత్యాచార బాధితులు 'గర్భధారణ వయసు'తో నిమిత్తం లేకుండా అబార్షన్ చేయించుకోవడానికీ అనుమతించాలని సుప్రీంకోర్టు ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. కొన్ని సందర్భాల్లో చివరి దశలోనూ గర్భవిచ్ఛిత్తికి వీలు కల్పించేలా చట్టాలను సవరించాలంది. మహిళలకు పునరుత్పత్తి హక్కుల్లో స్వయంప్రతిపత్తి ఉండాలనీ; గర్భధారణ, గర్భవిచ్ఛిత్తిలో వారి గౌరవాన్ని కాపాడాలనీ సర్వోన్నత న్యాయస్థానం చేసిన సిఫార్సు ఎంతో మానవీయమైనది, ఉన్నత విలువలతో కూడినది. నిజానికి, 2021లోనే రిజిస్టర్డ్ వైద్యుల పర్యవేక్షణలో గర్భస్రావం చేయించుకోవడానికి వీలు కల్పించే మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ(ఎంటీపీ) చట్టానికి చేసిన సవరణలు కీలక మార్పును తీసుకొచ్చాయి. నిర్దిష్ట పరిస్థితుల్లో మహిళలకు గర్భవిచ్ఛిన్న కాలపరిమితిని 24 వారాలకు పెంచడమే కాకుండా, రాష్ట్ర వైద్యమండలి తీవ్రమైన భ్రూణ లోపాలను నిర్ధారించిన సందర్భంలోనూ 24 వారాల వయసున్న పిండాన్ని తొలగించుకోవడానికి ఈ సవరణలు అనుమతించాయి. కానీ, ఈ ప్రక్రియను ఎలా నిర్వహించాలనే విషయంలో మాత్రం స్పష్టత లేదు.

చట్టపరమైన అస్పష్టతే సమస్య

సాధారణంగా 24 వారాల తరవాత గర్భస్రావం చేస్తే, తల్లి కడుపులోని పిండం లేదా బిడ్డ- గుండె కొట్టుకుంటూ, శ్వాస తీసుకుంటూ, కొన్నిసార్లు ఏడుస్తూ సజీవంగా బయటికి వచ్చే అవకాశం ఉంటుంది. అలా ఈ లోకంలోకి వచ్చే అవాంఛిత పసికందును ఏం చెయ్యాలో తెలీక వైద్యులూ, బాధిత కుటుంబాల వారూ తీవ్రమైన మానసిక సంఘర్షణకు లోనవుతారు. కొన్ని పాశ్చాత్య దేశాల్లో అయితే, గర్భంలో ఉన్నప్పుడే మందుల ద్వారా పిండాన్ని నిర్జీవంగా మార్చి, ఆ తరవాత కాన్పు చేస్తారు. ఇలాంటి సందర్భాల్లో అనుసరించాల్సిన పద్ధతులపై మన దగ్గర స్పష్టమైన మార్గదర్శకాలు లేవు. దీంతో ఇది వైద్యపరంగా, నైతికంగా, చట్టపరంగా ఎంతో సవాలుతో కూడిన పరిస్థితిని సృష్టిస్తోంది. కడుపులోని బిడ్డకు తీవ్రమైన లోపాలు ఉండటంవల్ల, లేదంటే అత్యాచార బాధితులకు గర్భవిచ్ఛిన్నం చేస్తున్నప్పుడు... నవజాత శిశువు పునరుజ్జీవన పద్ధతులు, సంరక్షణకు సంబంధించిన అంశాలు వైద్యులను ఎన్నో సందిగ్ధతల్లోకి నెట్టేస్తాయి. మన దేశంలో భ్రూణ లోపాలను ఆలస్యంగా గుర్తించడం అసాధారణమేమీ కాదు. గుండె, మెదడుకు సంబంధించిన కొన్ని లోపాలు రెండో లేదా మూడో త్రైమాసికంలో బయటపడతాయి. నాణ్యమైన స్కాన్‌లు అందుబాటులో లేకపోవడం, ఆలస్యంగా రిఫర్ చేయడం వల్ల బాధిత మహిళలు మూడో త్రైమాసికంలో వైద్యులను సంప్రదిస్తున్నారు. అత్యాచారం వంటి దారుణ ఘటనల్లో ఇది మరింత ఆలస్యం కావచ్చు. చట్టం ఇటువంటి గర్భస్రావాలకు అనుమతిస్తున్నప్పుడు, ఆ ప్రక్రియను ఉత్తమంగా ఎలా నిర్వహించాలనేది ఇప్పుడు వైద్యుల ముందున్న ప్రశ్న. న్యాయస్థానాలు గర్భవిచ్ఛిత్తి విషయంలో తల్లి స్వయంప్రతిపత్తికి, వైద్య మండలి పాత్రకు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే, పిండాన్ని నిర్జీవంగా మార్చడం వంటి ప్రక్రియల గురించి మన చట్టాల్లో స్పష్టమైన మార్గదర్శకాలు లేవు. దీనివల్ల భారతీయ వైద్యులు ఇలాంటి విషయాల్లో అంతర్జాతీయ పద్ధతులపైనో, తమ సంస్థాగత నిబంధనలపైనో ఆధారపడాల్సి వస్తోంది. సుప్రీంకోర్టు గర్భవిచ్ఛిత్తిని 21వ అధికరణ కింద రాజ్యాంగ హక్కుగా అభివర్ణించింది. 2024లో ఇచ్చిన తీర్పులో "గర్భవిచ్ఛిన్నం చేసుకునే హక్కు మహిళ గౌరవం, స్వయంప్రతిపత్తి, పునరుత్పత్తి నిర్ణయాల్లో అంతర్భాగం. గర్భవిచ్ఛిత్తి నిర్ణయం వ్యక్తిగతమైనది" అని విస్పష్టం చేసింది. 24 వారాల తరవాత గర్భస్రావాన్ని అనుమతిస్తున్నప్పుడు, ఆ ప్రక్రియను అత్యంత మానవీయంగా, సాధ్యమైనంత వేదనా రహితంగా నిర్వహించాల్సి ఉంది.

ప్రామాణికంగా నిర్ధరించాలి...

2023లో ఒక వైద్యుడు "గర్భవిచ్ఛిత్తికి ముందే పిండం హృదయ స్పందనను ఆపేయాలా?" అంటూ సుప్రీంకోర్టును అడిగారు. అందుకు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న స్పందిస్తూ- "ఇక్కడ పిటిషనర్ నిర్ణయాన్ని గౌరవించడం అవసరం... పిండాన్ని తల్లికి భిన్నమైన వ్యక్తిగా గుర్తించలేము" అని వ్యాఖ్యానించారు. తల్లి స్వయంప్రతిపత్తికే కాదు... వైద్యపరంగానూ స్పష్టతను ఇస్తోందా వ్యాఖ్య. అయితే, పిండాన్ని నిర్జీవంగా మార్చడానికి సంబంధించి తగిన మార్గదర్శకాలు లేకపోవడం కొన్ని ప్రమాదాలకు దారితీస్తుంది. ముఖ్యంగా వైద్య ప్రేరేపిత ప్రసవంతో శిశువు సజీవంగా జన్మిస్తే, ఆ బిడ్డ సంరక్షణ విషయంలో సందిగ్ధతలు తలెత్తుతాయి. ఆ శిశువుకు శ్వాస సరిగ్గా ఆడనప్పుడు వైద్యులు చేపట్టాల్సిన పునరుజ్జీవన బాధ్యతలకు సంబంధించి ప్రశ్న ఎదురవుతుంది. దాంతో చట్టపరమైన చిక్కులు వస్తాయి, శిక్ష పడుతుందనే భయంతో గర్భవిచ్ఛిత్తి సేవలు అందిస్తున్నవారు వెనకడుగు వేస్తున్నారు. దీన్ని గుర్తించిన సుప్రీంకోర్టు- చట్టపరమైన స్పష్టత కొరవడితే సేవలు అందకుండా పోతాయనీ అంగీకరించింది. అబార్షన్లకు అనుమతులు పెరుగుతున్న నేపథ్యంలో, భారత ప్రసూతి వైద్యం-స్త్రీ సంబంధ వ్యాధుల చికిత్సా సంఘాల సమాఖ్య వంటి జాతీయ సంస్థలు ఇటువంటి సందర్భాల్లో గర్భవిచ్ఛిత్తికి సంబంధించి ప్రామాణిక పద్ధతులను నిర్వచించడంతో పాటు సురక్షితమైన, సాక్ష్యాధార నమోదు పద్ధతులను వివరించాలి. సమ్మతి, డాక్యుమెంటేషన్ ప్రక్రియలను స్పష్టం చేయాలి. సదుద్దేశంతో పనిచేసే వైద్యులకు చట్టపరమైన రక్షణ కల్పించాలి. గర్భవిచ్ఛిత్తిని నైతికంగా, చట్టపరంగా, మానవీయంగా ఎలా నిర్వహించాలన్నది చాలా ముఖ్యం కాబట్టి, అందుకు స్పష్టమైన మార్గదర్శకాలను రూపొందించడం అత్యావశ్యకం.

రోహిణిలో కాదు.. రోళ్లు ఇప్పుడే పగులుతున్నయ్!

'రోహిణిలో రోళ్లు పగులుతాయి' అనేది మన పెద్దల నానుడి. సాధారణంగా మే నెల 25వ తేదీ తర్వాత 'రోహిణి కార్తె' ప్రవేశిస్తుంది. అంటే ఆ సమయంలో ఎండల తీవ్రత ఆ స్థాయిలో ఉంటుంది. కానీ, ప్రకృతి గతి తప్పి నెల రోజుల ముందే నిప్పుల వాన కురుస్తోంది. ఏప్రిల్ నెలలోనే ఎండలు 45 డిగ్రీలు దాటే శాయంటే ముందు రాబోయేది మామూలు కాలం కాదని, అత్యంత దారుణమైన విలయకాలం కాబోతోందని ప్రకృతి మనకు పంపుతున్న ప్రత్యక్ష హెచ్చరిక ఇది. గత దశాబ్దాల పొడవునా ఇంత వేడిని తెలుగు రాష్ట్రాలు ఎదుర్కోలేదు.

సూపర్ ఎల్ నినో..

భూమిపై అత్యంత వినాశకరమైన వాతావరణ పరిణామాల్లో ఎల్ నినో ఒకటి. పసిఫిక్ మహా సముద్రంలోని ఉపరితల జలాలు అసాధారణంగా వేడెక్కడాన్ని ఎల్ నినో అంటారు. సగటు ఉష్ణోగ్రత కంటే సముద్రపు నీరు 2.5 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా వేడెక్కితే దానిని 'సూపర్ ఎల్ నినో'గా శాస్త్రవేత్తలు పరిగణిస్తారు. తాజా నివేదికల ప్రకారం రానున్న జూలై నాటికి ఎల్ నినో ఏర్పడడానికి 61 శాతం అవకాశాలున్నాయి. ఆగస్టు నాటికి బలమైన ఎల్ నినో ఏర్పడడానికి 80 శాతం, ఏకంగా సూపర్ ఎల్ నినోగా మారడానికి 22 శాతం అవకాశాలున్నాయి. అంటే ఈ ఏడాది వాతావరణం అల్లకల్లోలం కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

చరిత్ర చెబుతున్న చేదు నిజాలు..!

సుమారు 150 ఏళ్ల క్రితం, 1876-1878 మధ్య కాలంలో వచ్చిన అతిపెద్ద ఎల్ నినో ప్రపంచ రూపురేఖలనే మార్చేసింది. ఎల్ నినో సృష్టించిన గ్లోబల్ కరువు కారణంగా మానవ జాతిలో దాదాపు 3 నుంచి 4 శాతం మంది తుడిచి పెట్టుకుపోయారు. వర్షాలు లేక, పంటలు పండక, తాగడానికి గుక్కెడు నీరు లేక కోట్లాది మంది ఆకలితో అలమటించి పిట్టల్లా రాలిపోయారు. కొద్దిరోజుల వ్యవధిలోనే నదులు, చెరువులు, భూగర్భ జలాలు ఆవిరైపోయాయి. భారత దేశంలో తీవ్రమైన కరువు దక్కన్ పీఠభూమిని, ముఖ్యంగా మద్రాసు, బొంబాయి, మైసూరు, హైదరాబాద్‌లను అతలాకుతలం చేసింది. 56 లక్షల నుండి 96 లక్షల మంది ప్రజలు మరణించారని అంచనా. ఈ సారి రాబోతున్నది మాత్రం అత్యంత శక్తివంతమైనదని వాతా వరణ పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రకృతి వైపరీత్యాల పరంపర..!

ఎల్‌నినో వస్తే వాతావరణం పూర్తిగా రివర్స్ అవుతుంది. ఎప్పుడూ కరువు ఉండే ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి, వర్షాలు బాగా పడే ప్రాంతాలు ఎడారుల్లా మారుతాయి. జూన్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో మొదలయ్యే ఈ ప్రభావం ఏడాది చివరి వరకు కొనసాగుతుంది. ఈ సూపర్ ఎల్ నినో ఎంట్రీ ఇస్తే నైరుతి రుతుపవనాలు తీవ్రంగా బలహీనపడతాయి. నైరుతి విఫలమైతే, దాని ప్రభావం ఈశాన్య రుతుపవనాల పైనా పడుతుంది. ఇప్పటికే భారతదేశంలోని ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు అట్టడుగు స్థాయికి పడి పోయాయి. ఒకవైపు మండుతున్న ఎండలకు ఉన్న ప్రాజెక్టుల నీరు ఆవిరైపోతుండగా, మరోవైపు వానలు పడకపోతే చుక్క నీరు ప్రాజెక్టు ల్లోకి చేరదు. అంటే తాగడానికి నీరు, సాగుకు ఆధారం కరువై దేశం కనీవినీ ఎరుగని నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుంది.

మేల్కొనాల్సిన సమయం..!

ప్రకృతి హెచ్చరికలు పంపుతున్నప్పుడు ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోకూడదు. రాబోయే కరువును ఎదుర్కోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. అందుబాటులో ఉన్న జల వనరులను కాపాడుకుంటూ, తక్కువ నీటితో పండే చిరుధాన్యాలు, ఆరుతడి పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి. పగులుతున్న రోళ్లు కేవలం ఉష్ణోగ్రతలకు మాత్రమే కాదు. రాబోయే విపత్తుకు సంకేతాలు. ఎల్ నినో అనే రాకాసి మన గుమ్మం దాకా వచ్చింది. దాన్ని ఎదుర్కొనేందుకు సమగ్రమైన ప్రణాళిక లేకపోతే మూల్యం చెల్లించేది సామాన్యులే.!

సాగు బాగు కోసం సంగ్రామం

'పొలాలకు పోతూ, వస్తూ ఎదురుపడ్డోళ్లమంతా ఎదల దుఃఖం పంచుకుంటున్నాం' అని ఇటీవల గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పలుకరిస్తే, జంగిలప్ప అనే రైతు నాతో ఆవేదనను పంచుకున్నాడు. 'రైతుకు ఏమియ్యకున్నా పురస్తేగాని, కనీసంగా పట్టింపు కూడా లేదని అర్థమైనాక అనాథలతీరైతిమని, రెక్కల కష్టం తప్ప మరేపనీ ఎరుగని రైతు లోలోపల తల్లడిల్లిపోతడన్న' అంటూ ఇంజన్న అనే పేద రైతు జతకూడి చెప్తుంటే అక్కడున్న మా అందరిలో ఆవేదన కలిగింది. ఇప్పుడు ఏ ఊర్లో, ఏ రైతును పలుకరించినా ఆ రైతుల్లానే వేదనను వెళ్లగక్కుతున్నారు. వదిలించుకున్న వేదనను మళ్లీ తగిలించుకొని విలవిల్లాడిపోతున్నారు. తెగులంటుకున్న తెలంగాణల గ్రామాలన్నీ దిగులంటుకొని దినదిన గండంలా గడుపుతున్నాయి. ఏ పీడదినాలైతే మళ్లీ కలలో కూడా రాకూడదని పోరాడారో అవే కల్లంలోకి, అందరి పల్లెంలోకి వచ్చి పడ్డాయి. రెండున్నరేండ్లుగా రేవంత్ సర్కార్ రీతిలేని పనితీరు వల్ల, రాష్ట్ర పునాది రంగంలో పస్తుల విధానం పునరావృతమయ్యింది. దశాబ్దాల పోరాటం, తొమ్మిదిన్నరేండ్ల ప్రగతి విప్లవ ఫలాలు బాల నాగమ్మ కథ సినిమాలో మాయలఫకీరు నాగమ్మను మాయం చేసినట్లు అయిపోయాయి. నిజానికి దశాబ్దాల విధ్వంస, వివక్షా విధానాల బారినపడి అప్పులు తప్ప ఏవీ పండవని ఆశలు చాలించుకున్న సాగు రంగాన్ని సస్యశ్యామలం చేయటానికి కేసీఆర్ ప్రభుత్వం పడరాని పాట్లెన్నో పడింది. రాష్ట్ర ఏర్పాటుకు మునుపు వ్యవసాయం దండగ లాంటి అనేక మాటలు పాలకుల నోటి వెంటే వినీవినీ, నీళ్లు లేక, కరెంట్ రాక రాత్రీపగలూ సేను సెలకల కోసం చకోరపక్షుల్లా బతికిన రైతులు వ్యవసాయంపై విశ్వాసం వదిలేశారు. ఆశ, ఆత్మవిశ్వాసం ఆవిరైన అన్నదాతలు అప్పులు, ఆత్మహత్యలు భరించలేక సేద్యానికి సెలవని వలసల జీవితం ఎంచుకున్నారు. అలాంటి అభద్రతాభావంలో తలమునకలై ఉన్న రైతు లోకంలో విశ్వాసం వికసింపజేయటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సర్వశక్తులు వొడ్డింది. బీఆర్ఎస్ సర్కార్ తెలంగాణ చారిత్రక నేపథ్యం, భౌగోళిక స్థితిగతులు, సామాజిక అవసరాలపైనే ఆర్థిక నమూనాను రూపొందించుకొని అమలుపరిచింది. పునాదిలో ఆరోగ్యకర స్థితిని స్థిరపరచకుండా, ఉపరితలంలో ఏ ఆర్థిక నమూనాతో ఊరేగినా వొరిగేదేమీ ఉండదనే దృష్టికోణం కలిగిన సర్కార్ కాబట్టే రైతు సంక్షేమ పథకాలను అత్యంత ప్రాధాన్యంగా ఆచరించింది.తెలంగాణ వార్తలు సాగునీరు, విద్యుత్తు, విత్తన పంపిణీ, పంటల కొనుగోలు ఇలా అన్నింటా ప్రతి ఏటా ఏమరుపాటుతో నడుచుకున్నది. అయితే ఏడు దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమ పథకాల పేరిట అనుసరించిన మూస, మోస విధానాల వొరవడికి స్వస్తిపలికి వ్యవసాయరంగ శాశ్వత స్థిరీకరణకు లోతైన, మానవీయ నమూనాను కేసీఆర్ సర్కార్ సాగు రంగంలో అమలు చేసింది. గుండెల నిండా తెలంగాణ తప్ప మరే ధ్యాస లేని గుణమున్న సర్కార్ కాబట్టే చెరువుల నుంచి నదుల వరకు ఏ నీటిబొట్టునూ వదలకుండా వొడిసిపట్టి, వ్యవసాయానికి అనుసంధానించింది కేసీఆర్ ప్రభుత్వం. గోదావరి నుంచి కృష్ణా, తుంగభద్ర వరకు ఏ నది నీటినీ నిరుపయోగంగా కిందకు వదలకుండా కాళేశ్వరం మొదలు తుమ్మిళ్ల దాకా ఏయే ప్రాజెక్టులు, ఎన్నెన్నో ఇక్కట్లను దాటి, వ్యయప్రయాసాలకు వోర్చి కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందో మన కండ్లకు కనిపిస్తున్నాయి. ఎనిమిదేండ్లలో లక్షా 76 వేల కోట్లను ఒక్క సాగునీటి రంగం మీదనే ఖర్చు చేసి కోటిన్నర ఎకరాలకు సాగునీరు అందించిన సర్కార్ ఈ దేశంలో ఏదైనా ఉన్నదా? లక్షా 37 వేల కోట్లు ఖర్చు చేసి 7 వేల మెగావాట్ల నుంచి 19,464 మెగావాట్లకు స్థాపిత విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచటమే కాదు, 6 లక్షల 87 వేల 500 కోట్ల ఆస్తులను విద్యుత్తు రంగంలో సృష్టించింది బీఆర్ఎస్ సర్కార్. కల్లాల్లోనే రైతుల సంపద వడగండ్ల వానకు ఆగమైపోరాదనే దృఢసంకల్పంతో 4 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 24.73 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యానికి నూతన గిడ్డంగులు నిర్మించటమే కాదు, లక్షా 35 వేల కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఆసరాగా నిలిచింది బీఆర్ఎస్ ప్రభుత్వం. రైతుబంధు, బీమా ఇలా ఎన్నో మానవీయ పథకాల అమలేకాదు, అడుగడుగునా రైతులకు అన్నీ తానై వెంట నిలిచింది. రేవంత్ సర్కార్ వచ్చిందే తడవుగా రాచి రంపా న పెట్టటానికి అన్నట్లు రైతుబంధుకు గండికొట్టి, నీటి ఇక్కట్లు, కరెంట్ కష్టాలకు తెరలేపింది. చివరికి పండించిన పంటనూ కొనకుండా రైతుల ఉసు రు పోసుకుంటున్నది. రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రె స్ ఇచ్చిన గ్యారెంటీలను గుర్తుచేసుకుంటే సీఎంతో ఏ బేతాళ మాంత్రికుడు కూడా తూగలేడు. ప్రతి మండలంలో అధునాతన మార్కెట్ యార్డ్ నిర్మాణంతో పాటు అనేక హామీలిచ్చి ఆదర్శ రైతు రాజ్యం తెస్తామని పాలకులు గొప్పలు చెప్పారు. కానీ రెండున్నరేండ్లలో పట్టించుకునే నాథుడే కరువై అనాథనైపోయానని వేదనకు రైతు లోకాన్ని గురిచేశారు. రైతు భరోసా ఎగ్గొట్టినా అసమర్థుడని తిట్టి వదిలేశారు. కానీ చివరికి రెక్కల కష్టాన్ని కూడా కొనకుండా వెక్కిరిస్తున్న కాంగ్రెస్ సర్కార్ తీరును మాత్రం రైతాంగం జీర్ణించుకోలేకపోతున్నది. కండ్లెదుటే కల్లాలన్నీ అల్లకల్లోలంగా మారిపోతున్నాయి. ఇప్పుడు ఏ ఊరి రైతును కదిలించినా కండ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి. గ్యారెంటీలు ఎగ్గొట్టిందే కాకుండా, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చినవన్నీ కూడా రేవంత్ సర్కార్ నిలిపేసింది. పైగా, వ్యవసాయ రంగంలో విధ్వంసక పాలనా నమూనాను అమలుపరుస్తున్నది. ఇలా ఒకవైపు రైతాంగాన్ని హింసిస్తూ, మరోవైపు ఈనెల 4 నుంచి రైతు వారోత్సవాల పేరిట అసత్యాల దంభాచారానికి ఒడిగట్టిన సర్కార్ గాయం మీద యాసిడ్ పోసినట్లుగా రైతులను ఎగతాళి చేస్తున్నది. అందుకే పొలాలకు పోయే తొవ్వల్లో ఏ ఇద్దరు రైతులు ఎదురుపడ్డా దిగులు పంచుకుంటున్నారు. మన సేద్యం కోసం సంగ్రామం తప్ప మరో మార్గం లేనేలేదు. దానికోసమే నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుతో శంఖారావం పూరిస్తున్నది.

మాజీ సైనికుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి.

అనంతపురం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎన్ రాజశేఖర్.

అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 06 :** జిల్లా కోర్టు సముదాయంలో గల న్యాయ సేవా సదన్ లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో అనంతపురం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎన్ రాజశేఖర్ మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల గారిని జిల్లా సైనిక్ అధికారి రజాక్ఖాన్ గారిని మున్సిపల్ పంచాయతీ మరియు పోలీస్ అధికారులను కోరారు. బుధవారం న్యాయ సేవా సదన్ లో వీర పరివార్ సహాయతా యోజన పథకం అమలులో భాగంగా మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులు మరియు జిల్లా రెవెన్యూ తదితర యంత్రాంగలతో ఈ సమన్వయ సమావేశాన్ని నిర్వహించి మాజీ సైనికులు యొక్క సమస్యల్ని తెలుసుకొని తద్వారా సంబంధిత శాఖలవారు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని మరియు వారికి న్యాయపరమైనటువంటి సలహాలు కొరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అనంతపురం అందుబాటులో ఉంటుందని వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి మలోల మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ గారు చొరవ తీసుకొని దాదాపు 50 మంది దాకా మాజీ సైనికులకు భూ పంపిణీ చేశామని సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించి తగువిధంగా స్పందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజాక్ ఖాన్ మాట్లాడుతూ మాజీ సైనికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అంజయ్య గారు జిల్లా పంచాయతీ అధికారి తరపున అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోలీసు వారు మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు సక్రమంగా నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

సెట్టూరు మండలంలోని కైరేవు గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్..

అనంతపురం,**ఆంధ్రజననాడు,మే 06 :** రీ సర్వే పనులు సక్రమంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సెట్టూరు మండలంలోని కైరేవు గ్రామంలో రీ సర్వే పనులలో భాగంగా సర్వేనెంబర్ 25 లో జరుగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ పనులను జాయింట్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అలాగే అక్కడ ఉన్న రైతులతో రీసర్వే వలన ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, లేవా అనే విషయమును మాట్లాడి జెసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు రీసర్వే అన్నది తమకు ఉపయోగకరంగా ఉన్నదని, ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న గట్టు వివాదాలు పరిష్కారం అవుతున్నావని తెలియజేశారు. అలాగే రీ సర్వే పనులలో ఏవైనా అవకతవకలు అలసత్వం ప్రదర్శించిన సంబంధిత అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సర్వే ఆన్లైన్ రికార్డ్స్, అనంతపురం, తహసిల్దార్ ఈశ్వరమ్మ, మండల సర్వేయర్ మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



అనంతరం కైరేవు గ్రామంలో ఉన్న స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ హాజరు రిజిస్టర్ మరియు సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వేస్తున్నారా, లేదా, సమయమునకు వస్తున్నారా లేదా, ఎన్ని సేవలందిస్తున్నారు, కార్యాలయంలో ఉన్న కంప్యూటర్లు, ప్రింటర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే సెట్టూరు మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంలో జరుగుచున్న పట్టాదార్ పాస్ బుక్ ల పంపిణీ ఏ విధంగా జరుగుతున్నదో జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ బుక్ లను పంపిణీ చేయనప్పుడు సంబంధిత విఆర్వోలు పట్టాదారులతో ఏ విధంగా ఈ ఈకెవైసి యాప్ ద్వారా తీసుకుంటున్నారు అనేది జెసి పరిశీలించారు. అలాగే అక్కడ ఉన్న ప్రజలకు ప్రభుత్వము అందించుచున్న సేవల గురించి తెలియజేశారు.

పెన్నహోబిళం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

ఉరవకొండ, **ఆంధ్రజననాడు,మే 06 :** అనంతరం మడుగుతేరు (రథోత్సవం)లో పాల్గొన్న మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.. మంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు.. ఉరవకొండ మండలం పెన్నహోబిళం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి చేరుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకి ఆలయ ఈఓ, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో మంత్రి పాల్గొన్నారు. తదనంతరం ఆశేష జన సందోహం మధ్య మడుగుతేరు (రథోత్సవం)లో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లా పోలీసుల ప్రతిష్టాత్మక "ఆపరేషన్ పీస్"

కదిరి, **ఆంధ్రజననాడు,మే 06 :** జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ గారి ఆదేశాల మేరకు కదిరి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం కీలక చర్యలు చేపట్టిన పోలీసులు... తరచూ గొడవలు, క్రిమినల్ కేసుల్లో పాల్గొంటూ రౌడీ షీట్లు ఓపెన్ చేయబడిన వ్యక్తుల ఇళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది.

భవిష్యత్తులో మళ్లీ గొడవలు, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యల్లో పాల్గొంటే:

నాన్-బెయిలబుల్ కేసులు అమలు

పట్టణ బహిష్కరణ

రూ.5 లక్షల వరకు బైండ్ ఓవర్ వసూళ్లు

వంటి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో టౌన్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు

మైనార్టీ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

వారికందించే పథకాలు, అభివృద్ధి మరింత విస్తృతంగా సాగుతాయి

స్పష్టం చేసిన మైనార్టీ సంక్షేమ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

విజయవాడలో జరిగిన మైనారిటీల సంక్షేమ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

పలు అంశాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన కమిటీ సభ్యుడు దగ్గుపాటి

అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 06 :** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఉభయసభల మైనార్టీ సంక్షేమ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన మైనారిటీల సంక్షేమ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఛైర్మన్ మహ్మద్ నజరీ అహ్మద్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మైనార్టీల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఇందులో ప్రధానంగా గత ఏడాది హజ్ యాత్రకు ఎంత మంది వెళ్లారు... రాష్ట్రంలో ఉన్న మసీదుల్లో ఇమామ్ లు మౌజీన్లకు ఎంత మందికి గౌరవ వేతనాలు అందాయి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో అనంతపురం జిల్లాలోని మైనార్టీల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. మసీదులు, ఈద్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి, అలాగే మౌజీన్లు, ఇమామ్ ల వేతనాలు ఇతర వాటి గురించి ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 4లక్షల 66వేల 918మంది అల్ప సంఖ్యాక వర్గాలు ఉండగా 4లక్షల 43వేల 456మంది ముస్లింలు ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ పథకాలు చాలా వరకు రాష్ట్రంలో అమలు కాకపోవడం వలన వారికి తగిన న్యాయం జరగడం లేదన్నారు. గతంలో రంజాన్ తోఫా, షాదీ తోఫా, విదేశీ విద్య వంటివి క్రమం తప్పకుండా అందించే వారన్నారు. గత వైసిపి పాలనలో అవి అమలుకాక చాలా మంది ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ పథకాలను ప్రస్తుతం మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సమావేశంలో ముస్లిం, మైనార్టీలకు సంబంధించిన అన్ని అంశాలు చర్చించామన్నారు. వారికి రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు అమలయ్యే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చీఎ-44 హైవే దోపిడీ కేసులను అత్యంత చాకచక్యంగా ఛేదించిన శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు మరోసారి తమ సామర్థ్యాన్ని నిరూపించారు.

పుట్టపర్తి, **ఆంధ్రజననాడు,మే 06 :** జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ గారి పర్యవేక్షణలో 10 ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటుచేసి, సాంకేతిక ఆధారాలు, జజుఖ ఫుటేజ్, విశ్లేషణలతో అత్యంత ప్రణాళికాబద్ధంగా దర్యాప్తు నిర్వహించి, అంతర్ రాష్ట్ర నేర ముఠాకు చెందిన 10 మంది ప్రధాన నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ముఠా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అనేక హైవే దోపిడీ కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. నకిలీ నంబర్ ప్లేట్లు, ఫేక్ సిమ్ కార్డులు, ఉూశ్రూ కాల్స్ ఉపయోగిస్తూ వాహనాలను టార్గెట్ చేసి, బాధితులను కిడ్నాప్ చేసి కోట్ల రూపాయలు దోచుకునే విధానాన్ని పోలీసులు బయటపెట్టారు.

స్వాధీనం చేసిన ఆస్తులు:

రూ.1 కోటి 26 లక్షల నగదు

దీవీఔ కారు

ఇన్నోవా & వాహనాలు

13 మొబైల్ ఫోన్లు

3 కత్తులు

పెప్పర్ స్ప్రే బాటిల్స్

ఫేక్ నంబర్ ప్లేట్లు

ఫేస్ మాస్కులు

పోలీసుల వేగవంతమైన చర్యలు, సాంకేతిక నైపుణ్యం, నిరంతర నిఘాతో ఈ కేసు ఛేదన సాధ్యమైందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో కీలకంగా పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే నేరస్తులపై ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. "నేరానికి పాల్పడితే తప్పించుకోవడం అసాధ్యం" అనే సందేశాన్ని శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. ప్రజల రక్షణే మా ధ్యేయం... నేరస్తులపై ఉక్కుపాదమే మా విధానం.

తిరుపతి జిల్లా పోలీస్ శాఖ.

తిరుపతి ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం

ఎర్ర చందనం అక్రమ రవాణా కేసు లలో తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర ముద్దాయిల పై కొనసాగుతున్న టాస్క్ ఫోర్సు ఆపరేషన్స్ .

తిరుపతి, **ఆంధ్రజననాడు,మే 06 :** 5-5-26న అరెస్ట్ కాబడిన నాజర్ ఇచ్చిన స్టేట్మెంట్ ద్వారా 24 గంటల లోపే అతని అనుచరులు మరియు అంతర రాష్ట్ర స్మగ్లర్లు ఎక్సోడస్ అలేక్సండర్ మరియు ఎూ. శేఖర్లను అరెస్ట్. 1 కోటి విలువైన 35 ఎర్ర చందనం దొంగలు, ఒక కారు వాహనం స్వాధీనం. టాస్క్ ఫోర్సు బృందాన్ని అభినందించిన టాస్క్ ఫోర్సు హెడ్ శ్రీ యల్. సుబ్బరాయుడు ఐ.పి.యస్ గారు. తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., గారి మార్గదర్శకత్వంలో, శ్రీ జీ. కులశేఖర్ గారి ఆధ్వర్యం లో శేషాచల అడవులలో ఎప్పటికీ అప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడం తో పాటు, ఎర్ర చందనం కేసు లలో ముద్దాయిలు గా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా నిన్నటి దినం అనగా 05.05.2026 వ తేది న అరెస్ట్ కాబడిన ముద్దాయి నాసర్ చీఖ ఏ నాసర్ భాయి ద్వార రాబడిన సమాచారం మేరకు ఈ దినం (06-05-2026) తమిళనాడు రాష్ట్రం, కోయంబత్తూరు జిల్లా, మేట్టుపాలెం సమీపంలోని రేకుల షెడ్డు మీద టాస్క్ ఫోర్సు పోలీసులు దాడులు జరపగా అక్కడ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, ఒక మహేంద్ర ఞఖఎ 700 వాహనం తో సహా 35 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన ఇద్దరిలో ఎక్సోడస్ అలేక్సండర్ మరియు ఎూ. శేఖర్ తమిళనాడు రాష్ట్రం కు చెందిన స్మగ్లర్లు గా గుర్తించడం జరిగింది. పట్టుబడిన మొత్తం పట్టుబడిన 35 ఎర్రచందం దుంగలు వాహనాలుతో సహా విలువ సుమారు 1 కోటి గా ఉంటుందని అంచనా వేయడం జరిగింది. ఈ స్మగ్లింగ్ లో ఇతర ప్రధాన సూత్రధారులను గుర్తించి వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది. అందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేసు లో ఎర్ర చందనం దొంగలు, వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అంతర రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడం తో పాటు వారికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుంది. మున్ముందు కూడా ఎర్ర చందనం అక్రమ రవాణా నివారణ మరియు స్మగ్లింగ్ చేసే వారి పై కఠిన చర్యలు కొనసాగుతుంది.

అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు:

ఎక్సోడస్ అలేక్సండర్ తండ్రి జాన్ చర్చిల్, అల్బోర్ట్ స్ట్రీట్, రామచంద్రోటగిరి, నీలగిరి జిల్లా, తమిళనాడు రాష్ట్రం. .శేఖర్, తండ్రి సేయతుస్మయిల్, ఙ.చీశ్.8/22, మసనియమ్మన్ కోవిల్ తొట్టం, జడయంపలయం, మేట్టుపల్యం, కోయ్యంబత్తూర్ జిల్లా, తమిళనాడు రాష్ట్రం.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం.

- భవానీనగర్‌లోని లక్కీ షాపింగ్ మాల్ వద్ద మహిళలకు ప్రత్యేక అవగాహన.

- శక్తి యాప్, లోన్ యాప్ మోసాలు, సైబర్ నేరాలపై వివరాలు.

- సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, తెలియని లింకులువీడియో కాల్స్‌పై హెచ్చరికలు.

- మహిళల భద్రత, గృహహింస, వేధింపులు, మహిళల అక్రమ రవాణాపై అవగాహన.

- చైన్ స్నాచింగ్, రాపిడో బైక్ ప్రయాణ భద్రత, అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లపై సూచనలు

తిరుపతి, **ఆంధ్రజననాడు,మే 06 :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీమతి శ్రీలత గారి ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని భవానీనగర్ పరిధిలో గల లక్కీ షాపింగ్ మాల్ వద్ద శక్తి టీమ్ మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రత కోసం ఉపయోగపడే శక్తి యాప్ గురించి, అత్యవసర పరిస్థితుల్లో దానిని ఎలా వినియోగించుకోవాలో వివరించారు. అలాగే ఇటీవల పెరుగుతున్న లోన్ యాప్ మోసాలు, సైబర్ నేరాలు, మోసపూరిత కాల్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు వంటి అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు పంపే తెలియని లింకులు, వీడియో కాల్స్ స్వీకరించరాదని సూచించారు. వ్యక్తిగత ఫోటోలు లేదా సమాచారం సోషల్ మీడియాలో పంచుకోవడం వల్ల తలెత్తే సమస్యలను వివరించి, సెల్‌ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా మహిళలపై జరిగే నేరాలు, గృహహింస, పని ప్రదేశాల్లో వేధింపులు, మహిళల అక్రమ రవాణా, ప్రస్తుతం సమాజంలో మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న వివిధ ఘటనలు వంటి అంశాలపై చర్చించి, ప్రతి మహిళ తన భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అలాగే ఇటీవల చోటుచేసుకుంటున్న చైన్ స్నాచింగ్ ఘటనలు, రాపిడో బైక్ ప్రయాణాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించి, పోలీసుల సహాయం పొందాలని శక్తి టీమ్ సభ్యులు మహిళలకు సూచించారు.

నేటి నుండే (మే7) ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు"

(ONE MONTH ONE VILLAGE FOUR VISITS) ¿±sÁ«ç¿£eT+ çbÍsÁ+uó„+

గ్రామ స్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:

అనంతపురము జిల్లా సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్

అనంతపురము, **ఆంధ్రజననాడు,మే 06 :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు" కార్యక్రమం ద్వారా ప్రజల భూమి మరియు రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించడమే లక్ష్యమని, నేటి మే నెల మొదటి గురువారం నుండి మన జిల్లాలో సదరు కార్యక్రమం ప్రారంభం అవుతుందని అనంతపురము జిల్లా సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్ రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. గ్రామాలను రెవెన్యూ వివాద రహిత గ్రామాలుగా మార్చడం, భూ రికార్డుల ఖచ్చితత్వం మరియు పారదర్శకతను పెంచడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. పదేపదే వచ్చే ఫిర్యాదులను తగ్గించి, ప్రజలకు వారి గ్రామంలోనే వేగవంతమైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఈ ప్రత్యేక కార్యాచరణ రూపొందించబడిందనీ అన్నారు.

కార్యక్రమ అమలు తీరు:

ప్రతి మండలంలో నెలకు ఒక రీ సర్వే చేసిన గ్రామాన్ని, అధికంగా రెవెన్యూ సంబంధిత సమస్యలు ఉన్న గ్రామాలను తహసీల్దార్ ఎంపిక చేసి, ప్రతి నెల ప్రతి గురువారం సంబంధిత అధికారులు ఆ గ్రామాన్ని సందర్శిస్తారు. ఒకవేళ గురువారం సెలవు దినం అయినచో మరుసటి పనిదినం రోజున ఈ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించకుండా ఉండరాదు. తహశీల్దార్, వీఆూ, సర్వేయర్, అటవీ శాఖ, దేవాదాయ శాఖ అధికారులు వారి శాఖ పరిధిలోని భూములు ఉంటే వారు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించడం.

నాలుగు సందర్శనల వివరాలు:

మొదటి గురువారం (ఫిర్యాదుల నమోదు): ప్రజల నుండి అసైన్డ్ భూములు, 22-ూ, చెరువు పోరంబోకు, సర్వే సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు. సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మిగిలినవన్నీ పోర్టల్‌లో నమోదు చేస్తారు. రెండవ గురువారం (పరిశీలన): స్వీకరించిన దరఖాస్తులపై ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు రికార్డుల పరిశీలన నిర్వహిస్తారు. మూడవ గురువారం (పరిష్కారం): విచారణ పూర్తయిన దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకుని, మ్యుటేషన్ లేదా ూూ సవరణ తదితర రెవెన్యూ అంశాలపై ఆదేశాలు జారీ చేస్తారు. నాల్గవ గురువారం (ముగింపు): గ్రామంలో గ్రామ సభ నిర్వహించి, పరిష్కరించిన సమస్యల జాబితాను ప్రకటిస్తారు. కోర్టు కేసులు మినహా మిగిలిన అన్ని ఫిర్యాదులను పరిష్కరించి, సదరు గ్రామాన్ని "జీరో పెండెన్సీ విలేజ్" గా తీర్చిదిద్దుతారు. ఈ కార్యక్రమం ద్వారా రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్ కోరారు. దీనివల్ల ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని, ఆ దిశలో రెవెన్యూ అధికారులు పనితీరు ఉండాలనీ అధికారులను జేసి ఆదేశించారు.

భారీగా పెరగనున్న ఉద్యోగుల జీతాలు కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్..



బ్యాంక్ ఉద్యోగులకు శుభవార్త. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగుల జీతాలు భారీగా పెరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ ప్రక్రియను మొదలుపెట్టనుంది. గతంలో తరహాలో ఏళ్ల పాటు కాకుండా 12 నెలల్లో ప్రక్రియ పూర్తి చేసేలా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులకు భారీ గుడ్ న్యూస్. వీరి జీతాలు భారీగా పెరగనున్నాయి. 13వ ద్వైపక్ష ఒప్పందం కోసం చర్చలను తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగులు తమ జీతాల కోసం సంవత్సరాల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రాబోయే 12 నెలల్లో వేతన సవరణ ప్రక్రియ ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం వేతన సవరణ ప్రక్రియను ఖరారు చేయాలని సూచించింది. 2017 నవంబర్ 1 నుంచి వేతన సవరణ ప్రక్రియ అమలు చేయాలని ఆర్థిక సేవల విభాగం బ్యాంక్ అధిపతులకు లేఖ రాసింది. ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లతో పాటు గరిష్టంగా 12 నెలల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ స్పష్టం చేసింది. గతంలో వేతన సవరణ ప్రక్రియ అనేది సంవత్సరాలు తరబడి సాగుతూ ఉండేది. అధికారిక నియమనిబంధనలను సవరించడానికి చాలా సమయం పట్టేది. దీంతో ఉద్యోగుల్లో అసంతృప్తి ఉండేది. కానీ ఈ సారి ఆర్థిక శాఖ వ్యూహం మార్చింది. ఒప్పందంతో పాటు సంబంధిత నియమాలన్నీ ఒకేసారి సవరించే ప్రక్రియను చేపట్టనుంది. సకాలంలో ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా ఉద్యోగులు తదుపరి గడువు తేదీ నుంచే సవరించిన వేతనాల ప్రయోజనం పొందగలరని మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డ్ స్థాయి పనితీరును సాధించాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.1.05 లక్షల కోట్లు సాధించగా.. 2024లో రూ.1.41 లక్షల కోట్లు సాధించాయి. ఇక 2025లో రూ.1.78 లక్షల కోట్లకు చేరుకుంటాయని బ్యాంకులు అంచనా వేశాయి. ప్రభుత్వ బ్యాంకులు లాభాల్లో ఉండటంతో ఉద్యోగులకు మెరుగైన జీతాలు ఇవ్వాలని, దీని వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు బ్యాంకింగ్ రంగం అనేది వెన్నెముక అని, ఉద్యోగులకు మెరుగైన జీతభత్యాలు అందించడం వల్ల వారి నైతిక స్థైర్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది దేశ ఆర్థిక వృద్ధిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని కేంద్ర ప్రభుత్వం కూడా విశ్వసిస్తోంది.

బంగారం ధరలపై ఎగిరి గంతేసే వార్త.. రాబోయే వారంలో మరింత తగ్గనున్న ధరలు..?

బంగారం కొనుగోలు చేసేవారికి గుడ్ న్యూస్ అందనుందా..? రాబోయే వారంలో ధరలు తగ్గనున్నాయా..? అంటే అవుననే అంటున్నారు నిపుణులు. ఫెడ్ సమావేశం, ఇరాన్-అమెరికా మధ్య చర్చలపై అనిశ్చిత నెలకొంది. అలాగే డాలర్ క్రమక్రమంగా బలపడుతోంది. దీంతో ధరలు మరింత పడిపోతాయని అంటున్నారు. బంగారం, వెండి ధరలు మరింత చౌకగా మారనున్నాయా..? రాబోయే వారంలో ధరలు మరింత తగ్గనున్నాయా..? అంటే అవుననే వార్తలు నిపుణుల నుంచి వినిపిస్తున్నాయి. గత వారం రోజులుగా పసిడి ధరలు పడిపోతూ వస్తోన్నాయి. దీంతో రాబోయే వారంలో కూడా పతనం కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తారు. రాబోయే వారంలో గోల్డ్,సిల్వర్ ధరలు ఒత్తిడిలో కొనసాగవచ్చని అంటున్నారు. ఇందుకు అనేక కారణాలు కూడా చెబుతున్నారు. ఫెడ్ సమావేశం, యూఎస్-ఇరాన్ మధ్య చర్చలు, డాలర్ బలపడటం వల్ల గోల్డ్ రేట్లలో పతనం చూడవచ్చని అభిప్రాయపడుతున్నారు. అలాగే అంతర్జాతీయంగా ముడి చమురు ధరలపై ఇన్వెస్టర్లు ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో బంగారం ధరలపై దీని ప్రభావం పడే అవకాశముందని అంటున్నారు.

ఉద్రిక్తతలు పెరిగితే..

ఇక డాలర్ బలంగా ఉండి అంతర్జాతీయంగా ఉద్రిక్తలు తగ్గితే గోల్డ్ రేట్లు భారీగా తగ్గే అవకాశముంది. ఇక వెండి ధరల్లో కూడా అస్థిరత కొనసాగే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. అయితే కేంద్ర బ్యాంకులు మృదువైన సంకేతాలు ఇచ్చినా లేదా భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగినా పసిడి ధరలు పుంజుకోవచ్చని అంటున్నారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గితే బంగారం, వెండి ధరలు భారీగా కుప్పకూలే అవకాశముందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఉద్రిక్తతలు తగ్గడం వల్ల బంగారంపై డిమాండ్ తగ్గుతుంది. దీని వల్ల ధరలు తగ్గుతాయని అంటున్నారు. అదే ఉద్రిక్తతలు పెరిగే మాత్రం ధరలు పెరిగే అవకాశముంటుందని నిపుణులు అంచనా వేస్తారు. అలాగే ఇరాన్ హార్ముజ్ జలసంధిపై పరిమితులు విధించింది. అక్కడ ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

కొనసాగుతున్న టెన్షన్

హర్ముజ్ జలసంధి వద్ద టెన్షన్ వాతావరణం ఉండటంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. దీని వల్ల ద్రవ్యోల్బణం పెరిగి మార్కెట్ అస్థిరత పెరిగే అవకాశాలుంటాయని చెప్పవచ్చు. ఇక ఏప్రిల్ 29వ తేదీన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ సమావేశం జరగనుంది. వడ్డీ రేట్లు, ఆర్థిక సూచిలు, ద్రవ్యోల్బణంపై ఫెడ్ వైఖరిని బట్టి మార్కెట్లు ప్రభావితం అవుతాయి. ఫెడ్ కఠిన వైఖరి ప్రదర్శిస్తే డాలర్ బలపడుతుంది. దీని వల్ల బంగారం, వెండిపై ఒత్తిడి మరింత పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాగా ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,040 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,41,200 వద్ద ట్రేడవుతోంది.

బ్యాంకు అకౌంట్ లేకున్నా గూగుల్ పేతో పైసలు పంపొచ్చు ఎలా అంటే..?



బ్యాంకు ఖాతా ఉంటేనే యూపీఐ పేమెంట్స్ చేయొచ్చు.. ఇది ఇప్పటివరకు మనందరికీ తెలిసిన రూల్.. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. మీ దగ్గర బ్యాంకు అకౌంట్ లేకపోయినా, మీరు గూగుల్ పే ద్వారా చిటికెలో పేమెంట్స్ చేయొచ్చు. ఇది ఎలా సాధ్యం అనుకుంటున్నారా..? గూగుల్ పే తీసుకొచ్చిన సరికొత్త యాప్షన్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మన దేశంలో ఎక్కడ చూసిన డిజిటల్ చెల్లింపులే. ఫోన్ పే, గూగుల్ పే వచ్చాక నగదు వాడకమే లేకుండా పోయింది. అయితే ఇప్పటి వరకు ఉన్న ఒకే ఒక్క నిబంధన ఏంటంటే.. యూపీఐ ద్వారా డబ్బులు పంపాలన్నా, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలన్నా ఖచ్చితంగా బ్యాంకు ఖాతా ఉండాలి. కానీ దేశంలోని అత్యధిక శాతం మందికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులకు, విద్యార్థులకు సొంతంగా బ్యాంకు అకౌంట్స్ ఉండవు. ఈ అడ్డంకిని తొలగిస్తూ టెక్ దిగ్గజం గూగుల్ పే ఒక సంచలన ఫీచర్‌ను తీసుకువచ్చింది. అదే పాకెట్ మనీ.

ఏమిటీ పాకెట్ మనీ ఫీచర్..?

ఈ ఫీచర్ ద్వారా ఒక వ్యక్తి తన బ్యాంకు ఖాతాను మరొకరి గూగుల్ పే ఖాతాకు లింక్ చేయవచ్చు. అంటే అకౌంట్ ఉన్న వ్యక్తి తన ఖాతా నుంచి కొంత యాక్సెస్‌ను అకౌంట్ లేని వ్యక్తికి ఇస్తాడు. తద్వారా రెండో వ్యక్తి తన ఫోన్ ద్వారా యూపీఐ చెల్లింపులు చేసినా ఆ సొమ్ము మాత్రం మొదటి వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచే డెబిట్ అవుతుంది. దీనివల్ల ప్రతి ఒక్కరికీ సొంత అకౌంట్ ఉండాలనే నిబంధన లేకుండానే డిజిటల్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు.

ఈ ఫీచర్‌ను సెటప్ చేయడం ఎలా..?

ఈ ప్రక్రియ చాలా సులభంగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది.

అకౌంట్ ఉన్నవారు: మీ గూగుల్ పే యాప్‌లోకి వెళ్లి.. పాకెట్ మనీ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ కాంటాక్ట్ లిస్ట్ నుండి ఎవరినైతే లింక్ చేయాలనుకుంటున్నారో వారి నంబర్‌ను సెలెక్ట్ చేయాలి.

అకౌంట్ లేనివారు: మీరు ఎంపిక చేసిన వ్యక్తి ఫోన్‌లో కూడా గూగుల్ పే యాప్ ఉండాలి. వారికి ఒక ఇన్విటేషన్ లింక్ వెళ్తుంది, దానిని వారు యాక్సెప్ట్ చేయాలి.

రిలేషన్‌షిప్: సెటప్ చేసే సమయంలో సదరు వ్యక్తితో మీకు ఉన్న రిలేషన్ ఏంటో చెప్పాలి.

లిమిట్ సెట్టింగ్: ఒక నెలలో వారు గరిష్టంగా ఎంత ఖర్చు చేయవచ్చో మీరు ముందే నిర్ణయించవచ్చు.

భద్రత నియంత్రణ

డబ్బు మీ అకౌంట్ నుంచి పోతుంది కాబట్టి, గూగుల్ పే ఇందులో పూర్తి కంట్రోల్‌ను మీకు ఇచ్చింది.

మీ అకౌంట్‌ను వాడుతున్న వ్యక్తి ఎక్కడ, ఎంత ఖర్చు చేస్తున్నారో మీ యాప్‌లో రియల్ టైమ్ నోటిఫికేషన్లు వస్తాయి.

మీరు వాడిన దానికంటే ఎక్కువ కరెంట్ బిల్లు వస్తుందాఒక్క కాల్‌తో సమస్యకు చెక్ పెట్టండిలా..



ఎండలు మండిపోతున్నాయి.. ఇంట్లో ఫ్యాన్లు, ఏసీలు ఫుల్ స్పీడ్‌లో తిరుగుతున్నాయి. అయితే గాలి చల్లగా ఉన్నా.. నెలాఖరున వచ్చే కరెంట్ బిల్లు మాత్రం చెమటలు పట్టిస్తోంది.. మీరు వాడిన దానికంటే ఎక్కువ బిల్లు వస్తోందా మీటర్ రీడింగ్‌లో తప్పులున్నాయని అనుమానంగా ఉందా ఆందోళన వద్దు.. ఒక్క కాల్‌తో మీ సమస్యకు ఎలా చెక్ పెట్టాలో తెలుసుకుందాం. భానుడి భగభగలు మొదలయ్యాయి. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ఇంట్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం విపరీతంగా పెరిగింది. అయితే వీటి వాడకంతో పాటు నెలాఖరున వచ్చే విద్యుత్ బిల్లు కూడా సామాన్యుల జేబుకు చిల్లు పెడుతోంది. చాలా సందర్భాల్లో మనం వాడిన దానికంటే ఎక్కువ బిల్లు రావడం, రీడింగ్‌లో తప్పులు జరగడం చూస్తుంటాం. ఇలాంటప్పుడు ఆందోళన చెందకుండా, మీ హక్కులను ఎలా ఉపయోగించుకోవాలో, బిల్లును ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు చూద్దాం.

అధిక బిల్లుకు కారణాలేంటి..?

కేవలం వాడకం పెరగడమే కాకుండా ఇతర సాంకేతిక కారణాల వల్ల కూడా బిల్లు భారీగా రావచ్చు.

మీటర్ లోపాలు: విద్యుత్ మీటర్ మొరాయించడం లేదా వేగంగా తిరగడం.

రీడింగ్ తప్పులు: సిబ్బంది రీడింగ్ తీసేటప్పుడు అంకెలు తప్పుగా నమోదు చేయడం.

బకాయిలు: గత నెల కట్టిన బిల్లు అప్‌డేట్ కాకపోవడం వల్ల, ఆ మొత్తం ప్రస్తుత బిల్లులో కలిసి రావడం.

పరిష్కారం మీ చేతుల్లోనే: హెల్ప్‌లైన్ నంబర్ 1912

విద్యుత్ బిల్లులో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే మీరు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా 1912 అనే ఒకే హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 1912కు కాల్ చేసి, మీ కస్టమర్ ఐడి లేదా == నంబర్ చెబితే ప్రతినిధులు ఫిర్యాదు నమోదు చేసుకుంటారు. ఈ నంబర్ రోజులో 24 గంటలూ అందుబాటులో ఉంటుంది.

వాట్సాప్ ద్వారా సులభంగా..

కాల్ చేయడం ఇబ్బందిగా అనిపిస్తే, మీరు వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.

మీ ఫోన్‌లో 8800001915 నంబర్‌ను సేవ్ చేసుకోండి.

అని మెసేజ్ పంపి, అక్కడ వచ్చే ఆప్షన్లలో మీ భాషను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేయండి.

ఫిర్యాదు చేశాక మీకు వచ్చే రిఫరెన్స్ నంబర్ ద్వారా మీ సమస్య ఏ దశలో ఉందో ట్రాక్ చేయవచ్చు. సాధారణంగా 3 నుండి 7 రోజుల్లో అధికారులు మీ ఇంటికి వచ్చి మీటర్ తనిఖీ చేస్తారు.

బిల్లు తగ్గించుకోవడానికి చిట్కాలు

ఫిర్యాదు చేయడంతో పాటు మనం కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బిల్లును నియంత్రించవచ్చు..

బల్బులు: పాత ఫిలమెంట్ బల్బుల స్థానంలో ాజుణ బల్బులను వాడండి. ఇవి 80శాతం వరకు విద్యుత్‌ను ఆదా చేస్తాయి.

స్టార్ రేటింగ్: ఏసీ లేదా ఫ్రిజ్ కొనేటప్పుడు 5-స్టార్ రేటింగ్ ఉన్నవి ఎంచుకోండి.సీ టెంపరేచర్: ఏసీని ఎప్పుడూ 24ీజ నుండి 26ీజ మధ్య ఉంచడం వల్ల కంప్రెసర్ మీద భారం తగ్గి బిల్లు తక్కువగా వస్తుంది.

అనవసర ప్లగ్స్: వాడనప్పుడు మొబైల్ ఛార్జర్లు, టీవీ స్విచ్‌లు ఆపివేయండి. ప్లగ్ పాయింట్లలో ఉండే లీకేజ్ కరెంట్ కూడా బిల్లు పెరగడానికి కారణమవుతుంది.

ఆక్సిజన్ సిలిండర్ లేకుండా ఈ రైలు ఎక్కలేరయ్యో.. ప్రపంచంలోనే అత్యంత సాహసోపేత ప్రయాణం ఎక్కడో తెలుసా..?

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు మార్గంలో ప్రయాణించడం అంటే అది కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు, అదొక గొప్ప సాహసం. సముద్ర మట్టానికి వేల అడుగుల ఎత్తులో, మేఘాల మధ్య సాగే ఈ అద్భుత రైలు ప్రయాణం గురించి వింటే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. టికెట్ ధర సామాన్యులకు అందుబాటులో ఉన్నా, ఈ ప్రయాణానికి గుండె ధైర్యం మాత్రం పుష్కలంగా ఉండాలండోయ్..! ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే లైన్‌గా పేరుగాంచిన క్వింగ్హై-టిబెట్ రైల్వే మార్గం అద్భుతాలకు నిలయం. దాదాపు 1,956 కిలోమీటర్ల పొడవున్న ఈ రైలు మార్గం ప్రయాణికులకు సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తుంది. ఈ ప్రయాణంలో రైలు సగటున 4,000 మీటర్ల (సుమారు 13,123 అడుగులు) ఎత్తులో పరుగులు తీస్తుంది. ప్రయాణంలో అత్యున్నత పాయింట్ అయిన 'టాంగులా పాస్' వద్ద రైలు ఏకంగా 5,072 మీటర్ల (16,640 అడుగుల) ఎత్తుకు చేరుకుంటుంది. ఆ సమయంలో మనం భూమిపై ఉన్నామా లేక ఆకాశంలో విహరిస్తున్నామా అన్నంత అనుభూతి కలుగుతుంది.

ప్రాణవాయువు పడిపోయే ఎత్తులో అత్యాధునిక రక్షణ..

సాధారణంగా ఇంత ఎత్తులో ఆక్సిజన్ స్థాయిలు భూమిపై కంటే 40 శాతం తక్కువగా ఉంటాయి. శ్వాస తీసుకోవడం చాలా కష్టతరంగా మారుతుంది. అందుకే ఈ రైలును ప్రత్యేకంగా రూపొందించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రైలులో రెండు రకాల ఆక్సిజన్ వ్యవస్థలు పనిచేస్తాయి. ఈ వ్యవస్థల ద్వారా రైలు లోపల ఆక్సిజన్ పరిమాణాన్ని బయటి వాతావరణం కంటే 23 శాతం అదనంగా పెంచుతారు. అయినప్పటికీ, రైలు గరిష్ఠ ఎత్తుకు చేరుకున్నప్పుడు ప్రయాణికుల సీట్ల పైన ఉండే ఆక్సిజన్ మాస్కులు వాటంతట అవే కిందకు వస్తాయి. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు రైలులోనే ఆసుపత్రి తరహా ఏర్పాట్లు ఉంటాయి.

కనువిందు చేసే ప్రకృతి దృశ్యాలు..

ఆక్సిజన్ సమస్యలు ఉన్నప్పటికీ, కిటికీ గుండా కనిపించే ప్రకృతి దృశ్యాలు ప్రయాణికుల అలసటను మర్చిపోయేలా చేస్తాయి. బీజింగ్, షాంఘై వంటి నగరాల నుంచి ప్రారంభమై టిబెట్ మంచు కొండల గుండా ఈ రైలు సాగుతుంది. నీలిరంగు ఆకాశం కింద తెల్లటి మంచుతో కప్పబడిన పర్వతాలు, పచ్చని లోయలు ప్రయాణికులకు మరపురాని జ్ఞాపకాలను మిగిలిస్తాయి. ఈ అద్భుత దృశ్యాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు.

సామాన్యులకు అందుబాటులో టికెట్ ధరలు..

ఇంతటి సాహసోపేతమైన, విలాసవంతమైన ప్రయాణానికి లక్షల రూపాయలు ఖర్చవుతాయని అనుకుంటే పొరపాటే. ప్రయాణికుల సౌకర్యార్థం ఇందులో మూడు రకాల తరగతులు ఉన్నాయి:

హార్డ్ సీట్: ఇది అత్యంత చౌకైనది. దీని ధర కేవలం 212 రూపాయలు (360 యెన్లు) మాత్రమే.

హార్డ్ స్లీపర్: దీని టికెట్ ధర సుమారు 425 రూపాయలు (720

హనీట్రాప్‌తో అనంత ప్రతిష్ట దెబ్బతింది..!

ప్రశ్నించేవారికి నోటీసులా..!

అనంతపురం, **ఆంధ్రజనవాడు,మే 06 :** హనీట్రాప్ సామాజిక రుగ్మతగా మారకముందే చర్యలు తీసుకోవాలి..! ముఠా సభ్యుల్లో వచ్చిన విబేధాలా కారణంగానే పోలీసులు, మీడియాకు ఉప్పందించారు..! వారిలో వారు కోట్లాడకుంటే తప్ప బయకురాని పరిస్థితి..! నిజాయితీగా పనిచేసే పోలీసులు చాలామంది ఉన్నారు..!

కొందరు మాత్రం అసాంఘిక కార్యకలాపాలకు ఊతం ఇస్తున్నారు..! జగనన్నకాలనీల్లో కంకర, బ్రిక్స్, ఇసుక, సెంట్రింగ్ సామన్లు,పెల్లలు, ఐరన్ స్టూళ్లు ఎత్తుకెళ్లారని ఆధారాలతో సహ ఫిర్యాదు చేశాం.. ఒక్కరిపైనా కనీస చర్యలు తీసుకోలేదు..! ÷ఒక్కో క్రషర్ యజమాని నెలకు ఐదారు లక్షలు పరిటాల శ్రీరామ్‌కు చెల్లించాలి..!టమాటా మండీ నుంచి రోజు 56 లక్షలు పరిటాల శ్రీరామ్‌కు టోల్ కట్టాలి..! ఇది ముమ్మాటికీ దొంగల రాజ్యమే..! ధర్మవరం, అనంతపురం రూరల్ రిజిస్ట్రర్ ఆఫీసుల్లో వసూళ్లు చేయడం లేదా..! రోజూ లక్షల రూపాయలు చూడందే అధికార పార్టీ నాయకులు నిద్ర రావడం లేదు..! ఇలాంటి వాటిని ప్రశ్నిస్తే నోటీసులు ఇస్తారా?. జైలుకు పంపుతారా..! రిటైర్డ్ ముందు ఆర్డీఓ దందాలు చేస్తున్నాడంటూ పేపర్లు రాస్తుంటే ఏమి చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ భూములు, వంక పొరంబోకు భూములకు ఇష్టానుసారంగా కట్టబెట్టడం లేదా..! నరసనాయనికుంటలో టీడీపీ నాయకుల ఇళ్లల్లో జగనన్నకాలనీ వస్తువులు ఉన్నాయి. మీరు ఇప్పటికైనా విచారించండి..!రాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న చీకటి దందాలన్నింటిపైనా కేసులు కట్టి విచారణ చేయండి..! మీరు ఈరోజు పట్టించుకోకపోయినా మా జగనన్న సీఎం, నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం..! హనీట్రాప్ దందాపై సీబీఐతో విచారణ చేయిస్తాం మీరు ఇచ్చిన నోటీసుకు సమాధానం ఇస్తా. మీరు పిలిచినప్పుడు విచారణకు హాజరవుతా..! పోలీసింగ్ మీ బాధ్యత అయితే సోషల్ పోలీసింగ్ మా బాధ్యత..! అత్యంత హేయమైన హనీట్రాప్ లాంటి ఘటనను వెలుగులోకి తెచ్చిన డీఐజీ, ఎస్పీకి మరోమారు అభినందనలు..! మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లా చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఇటీవల వెలుగులోకి వచ్చిన హనీట్రాప్ దందా వ్యవహారం జిల్లా ప్రతిష్ట దెబ్బతిందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, టీడీపీ ముఠాల్లో వచ్చిన బేధాభిప్రాయాల కారణంగా ఒక వర్గం వారు పోలీసులు, మీడియాకు ఉప్పందించారు. వారిలో వారు కొట్లాడుకుంటే తప్ప ఇది బయటకు రాని పరిస్థితి. అనంతపురం జిల్లాలో ఇసుక దందా, క్రికెట్ బెట్టింగులు, మట్కా నడుస్తోంది. చాలా పోలీస్‌స్టేషన్లకు ఇది మంచి ఆదాయ వనరుగా మారింది. అలాంటి స్టేషన్లకు రావాలంటే చాలా డిమాండ్. నిజాయితీగా పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది చాలామందే ఉన్నారు. కొందరు మాత్రం ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఊతం ఇస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ జిల్లాలోనైనా ఒకేసారి 9 మంది పోలీసులపై చర్యలు తీసుకున్న సందర్భం ఉందా?. అనంతపురం జిల్లాకు ఈ హనీట్రాప్ వ్యవహారం ఒక మాయని మచ్చ. ఎక్కువ రోజులు ఇన్విస్టేషన్ జరిగితే జిల్లా ప్రతిష్ట మసకబారుతుందనే అనుమానంతో ఇన్విస్టిగేషన్ ఆపేశారేమోననిపిస్తోంది. కాకపోతే ఇది ఒక సామాజిక సమస్యగా గుర్తించండి. మనిషి బలహీనతను ఆసరగా చేసుకుని డబ్బులు సంపాదించేందుకు అక్రమమార్గంగా ఎన్నుకున్నారు. అందమైన అమ్మాయిల గొంతు, అందమైన అమ్మాయిల ఫొఫైల్ పిక్ పెట్టుకున్న వాట్సాప్ కాల్స్‌తో ఫోన్లు చేసి, మెసేజ్‌లు చేసి, ప్రొవోక్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. సమాజంలో గౌరవంగా బతుకుతున్న అనేకమందికి ఫోన్లు వచ్చాయి. ఎవరెవరికి ఫోన్లు వచ్చాయి, ఎవరి నుంచి వచ్చాయి అనేది పోలీసులే తేల్చాల్సి ఉంది. మీ వద్ద ఏదైనా సమాచారం ఉంటే పంపించి దర్యాప్తునకు సహకరించాలని నాకు నోటీసు అందజేశారు. జగనన్నకాలనీల్లో కంకర, బ్రిక్స్, ఇసుక, సెంట్రింగ్ సామన్లు,పెల్లలు, ఐరన్ స్టూళ్లు ఎత్తుకెళ్లారని ఆధారాలతో సహ ఫిర్యాదు చేశాం. నరసనాయనికుంటలో టీడీపీ నాయకుల ఇళ్లల్లో జగనన్నకాలనీ వస్తువులు ఉన్నాయి. మీరు ఇప్పటికైనా విచారించండి. ఇక ఆలమూరులో ఒక ఆటో, ఒక బొలేరో వాహనం పట్టించాం. రెండు బైకుల నంబర్లు ఇచ్చాం. ఫొటోలు ఇచ్చాం. చివరకు దొంగలను కూడా పట్టించాం. ఏమి చర్యలు తీసుకున్నారు?. కనీస చర్యలు తీసుకోకపోతే ఏమని భావించాలి. దొంగలకు ఊతం అందిస్తున్నారని భావించాలా?. ఒకడైతే సెంట్రింగ్ సామన్లు ఎత్తుకెళ్లేందుకు వచ్చి..అడ్డుకున్న వాచ్‌మన్‌తో 'ఏయ్ సిద్ధార్థ్‌తో మాట్లాడతావా? శ్రీరామ్‌తో మాట్లాడతావా?' అని అన్నాడు. దొంగలు వారిపేర్లు చెప్పుకుంటుంటే డిపార్ట్‌మెంట్‌కు పట్టించలేదంటే ఇది దొంగల రాజ్యం అనాలా? మరేమనాలి. పెన్నానది కింద ఇసుక కాకి ఎత్తుకుపోయిందా?. రోజుకు 500 ట్రాక్టర్ల ఇసుకను ఎత్తుకెళ్తుంటే పోలీసులకు తెలీకుండా ఎత్తుకెళ్లారా? మా హయాంలో తట్టెడు ఇసుకను ఎత్తుకెళ్లాలని చూస్తే కేసులు బనాయించారు. ఒక్కో క్రషర్ యజమాని నెలకు ఐదారు లక్షలు పరిటాల శ్రీరామ్‌కు చెల్లించాలి. టమాటా మండీ నుంచి రోజు 56 లక్షలు పరిటాల శ్రీరామ్‌కు టోల్ కట్టాలి. ఇది ముమ్మాటికీ దొంగల రాజ్యమే. మా హయాంలో టెండర్లు నిర్వహించి టోల్‌ద్వారా వచ్చిన 4 కోట్ల ఆదాయంతో పంచాయతీ అభివృద్ధి చేశాం. అదికూడా ఒక్కో వాహనానికి 200 మాత్రమే వసూళ్లు చేసేవారు. ఇప్పుడు అనధికారికంగా 2 వేలు వసూలు చేస్తున్నారంటే 4050 కోట్లు కాదా?. రిటైర్డ్ ముందు ఆర్డీఓ దందాలు చేస్తున్నాడంటూ పేపర్లు రాస్తుంటే ఏమి చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ భూములు, వంక పొరంబోకు భూములకు ఇష్టానుసారంగా కట్టబెట్టడం లేదా?. ధర్మవరం, అనంతపురం రూరల్ రిజిస్ట్రర్ ఆఫీసుల్లో వసూళ్లు చేయడం లేదా? రోజూ లక్షల రూపాయలు చూడందే అధికార పార్టీ నాయకులు నిద్ర రావడం లేదు. ఇలాంటి వాటిని ప్రశ్నిస్తే నోటీసులు ఇస్తారా?. జైలుకు పంపుతారా? పేరూరు డ్యాంకు వరుసగా మూడేళ్లు నీళ్లు తీసుకొచ్చి రైతులను బతికించిన చరిత్ర మాది. అదే రైతులను ఎండబెట్టి ఊళ్లు విడిపిస్తున్న చరిత్ర పరిటాల కుటుంబానిది. మా హయాంలో ఈస్థాయి ఆర్గనైజ్డ్ క్రైం ఎక్కడా జరగలేదు. హత్యలు జరగలేదు. కొవ్వు పట్టిన పరిటాల సునీత సోదరులు అమాయకుడైన మజ్జిగ లింగమయ్యను హత్య చేస్తే ఎక్కడికి పోయింది మీ పోలీసు రాజ్యం?. రాప్తాడులో నారాయణరెడ్డి, ముత్యాలమ్మ దంపతులను వారి పొలంలో కిరాతకంగా హత్య చేస్తే బాధిత కుటుంబ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారా? హనీట్రాప్ సామాజిక రుగ్మతకగా మారకముందే చర్యలు తీసుకోవాలి తప్ప ప్రశ్నించేవారిని గొంతు నొక్కొద్దు. ఇలాంటివి అరికట్టేందుకు అందరూ సహకరిస్తాం. ఇలాంటివి నాలుగు నోటీసులు ఇచ్చినా, జైలుకు పంపినా నా గొంతు నులపలేరు. జిల్లాలో జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించడానికే వైఎస్సార్‌సీపీ నన్ను ఇక్కడ పెట్టింది. ధర్మవరంలో గడిచిన 24 నెలల్లో పరిటాల శ్రీరామ్ ఎన్నికోట్లు వసూళ్లు చేశాడో విచారించగలరా? ధైర్యంగా ఫిర్యాదులు ఇవ్వలేని దుస్థితి బాధితులది. ధర్మవరానికి చెందిన ఓ కీలకమైన బీజేపీ లీడరు ఈ హనీట్రాప్ దందాలో ఉన్నాడు. పోలీసులకు చేతనైతే ఆయనను పట్టుకొచ్చి లోపలేయండి. రంగమ్మ సెవెన్ హిల్స్ హోటల్ వద్ద ఎవరెవరిని కలిసిందో బయటకు తీయండి. పక్కన ఉన్న టీ హోటల్, పెట్రోల్ బంకు ఉద్యోగులను ఆరా తీయండి. సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించండి. సమాజ వ్యతిరేక శక్తులతో పోలీసు ఆఫీసర్ శ్రీహర్షకు ఏమి పని. ఇసుక, మట్టి అక్రమ రవాణా, పీడీఎస్ బియ్యం తరలింపు తదితర నీచమైన పనుల్లో డబ్బులు దండుకుంటున్న వారు హనీట్రాప్ డబ్బులు తీసుకోకుండా ఉంటారా?. పరిటాల సునీత తమ్ముడు మురళీ పుట్టిన రోజు వేడుకలు జరిగిన ఫాంహౌస్‌కు ఎవరెవరు వచ్చారు? రంగమ్మ అక్కడికి రాలేదా? దీనిపై పూర్తిగా విచారించండి. పరిటాల శ్రీరామ్, బాలాజీ, మురళీకు ఎక్కడి నుంచి డబ్బులు వస్తున్నాయో బ్యాంకు అకౌంట్లు పరిశీలించండి. రాప్తాడు నియోజకవర్గంలో జరుగుతున్న చీకటి దందాలన్నింటిపైనా కేసులు కట్టి విచారణ చేయండి. మీరు ఈరోజు పట్టించుకోకపోయినా మా జగనన్న సీఎం, నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. హనీట్రాప్ దందాపై సీబీఐతో విచారణ చేయిస్తాం. ఇప్పటికైనా సూత్రదారులను విచారించండి. కేసులు నమోదు చేయండి. మీరు ఇచ్చిన నోటీసుకు సమాధానం ఇస్తా. మీరు పిలిచినప్పుడు విచారణకు హాజరవుతా. పోలీసింగ్ మీ బాధ్యత అయితే సోషల్ పోలీసింగ్ మా బాధ్యత. అత్యంత హేయమైన హనీట్రాప్ లాంటి ఘటనను వెలుగులోకి తెచ్చిన డీఐజీ, ఎస్పీకి మరోమారు అభినందనలు

20 ఏళ్ల హోమ్ లోన్ 13 ఏళ్లల్లోనే తీర్చవచ్చు ఈ చిన్న టిప్స్ పాటిస్తే మీపై ఆర్థిక భారం తగ్గినట్లే..

ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో సొంతిల్లు నిర్మించుకునేందుకు చాలామంది బ్యాంకుల నుంచి హోమ్ లోన్ తీసుకుంటున్నారు. ఇటీవల ఎన్ఎఫ్‌బీసీ సంస్థలు కూడా హోమ్ లోన్ జారీ చేస్తున్నాయి. అయితే హోమ్ లోన్ 13 ఏళ్లల్లోనే తీర్చడం వల్ల మీకు వడ్డీ ఆదా అవుతుంది. సొంతిల్లు నిర్మించుకోవాలనేది ప్రతీఒక్కరి జీవితకాలపు కల. తమ కలను నిజం చేసుకునేందుకు తాము కష్టించి సంపాదించిన సొమ్మును కూడబెట్టుకుంటూ ఉంటారు. అయితే ముడి సరుకు ధరలన్నీ పెరిగిన క్రమంలో ఇప్పట్లో ఇల్లు నిర్మించడం పెద్ద భారంగా మారింది. సొంతింటి కోసం రూ.లక్షల ఖర్చు అవుతుంది. సామాన్యుడి దగ్గర అంత డబ్బులు ఉండవు. దీంతో బ్యాంక్ నుంచి హోమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. గృహ రుణం కాలపరిమితి 20 ఏళ్ల వరకు ఉంటుంది. అయితే 20 ఏళ్ల పాటు ఈఎంఐ చెల్లించుకుంటూ ఉంటే వడ్డీ ఎక్కువ అవ్వడంతో పాటు ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుంది. అయితే కొన్ని చిట్కాలు పాటించడం వల్ల 13 నుంచి 14 ఏళ్లల్లో హోమ్ లోన్ తిరిగి చెల్లించవచ్చు. అదెలా అనేది ఇప్పుడు చూద్దాం.

ఈ మూడు మార్గాలు

ఉదాహరణకు మీరు 20 ఏళ్లల్లో చెల్లించడానికి 8.5 శాతం వడ్డీతో రూ.40 లక్షల హోమ్ లోన్ తీసుకున్నారనుకుందాం. మీకు నెలకు ఈఎంఐ రూ.34,678 పడుతుంది. మీరు 20 ఏళ్ల పాటు చెల్లిస్తూ ఉంటే రూ.83 లక్షలు కూడబెడతారు. అదే మీరు 13 సంవత్సరాల్లో తిరిగి చెల్లించాలంటే ఈఎంఐను పెంచుకోవాల్సి ఉంటుంది. ఈఎంఐ రూ.44,200కి పెంచుకుంటే 13 ఏళ్లకు రూ.68,95,200 అవుతుంది. ఈ విధానంలో మీకు రూ.14,27,520 వడ్డీ ఆదా అవుతుంది. ఇక ఇదే కాకుండా ప్రతీ ఏడాది ముందుగా చెల్లించే పద్ధతి మరోకొటి ఉంది. ఈఎంఐ రూ.34,678 ఉండగా.. సంవత్సరానికి రూ.2 లక్షలు ముందే చెల్లించండి. దీని వల్ల కాలపరిమితి 13 సంవత్సరాలకు తగ్గుతుంది. ముందుగా చెల్లించడం వల్ల ఈఎంఐల సంఖ్య తగ్గుతుంది. దీని వల్ల రూ.6 నుంచి రూ.8 లక్షల వరకు వడ్డీ ఆదా అవుతుంది. ఇక ఈఎంఐ చెల్లింపులు, ముందస్తు చెల్లింపులు రెండూ ఎంచుకోవడం వల్ల కూడా లాభం జరుగుతుంది. దీని వల్ల రూ.13 నుంచి రూ.14 లక్షల వరకు మీకు ప్రయోజనం ఉంటుంది.

ఈఎంఐ తగ్గించుకోవడం ఎలా..?

అలాగే మీరు ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఎంచుకుంటే ఆర్బీఐ వడ్డీ రేటు తగ్గించినప్పుడలా మీకు ఈఎంఐ తగ్గుతుంది. దీంతో బ్యాంక్‌కు వెళ్లి ఈఎంఐ తగ్గించమని అడగండి. దీంతో బ్యాంకులు వడ్డీ రేటు తగ్గించడం వల్ల మీకు ప్రయోజనం ఉంటుంది. ఇక ఏదైనా బ్యాంకులు వడ్డీ రేటు తక్కువగా ఉంటే.. ఈ బ్యాంక్ నుంచి ఆ బ్యాంక్‌కు మీ లోన్‌ను బదిలీ చేసుకోండి. దీన వల్ల కూడా మీకు లాభం ఉంటుంది.

బంగారం నల్లగా మారితే అది నకిలీదేనా..? కొనేముందు ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

ప్రస్తుతం బంగారం ధర తగ్గడంతో అమ్మకాలు మళ్లీ పుంజుకున్నాయి. ఇటీవల అక్షయ తృతీయ రావడంతో గోల్డ్ విక్రయాలు పెరిగాయి. అయితే గోల్డ్‌ను కొన్ని రోజులు వాడిన తర్వాత నల్లగా మారుతాయా.. నల్లగా మారితే నకిలీ గోల్డ్ అని అర్థమా.. అనే విషయాలు చూద్దాం. ప్రస్తుతం బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో తులం బంగారం రూ.1.80 లక్షల జీవితకాలపు గరిష్ట స్థాయికి చేరుకోగా.. ఆ తర్వాత నుంచి క్రాష్ అవుతూ వస్తోంది. ప్రస్తుతం రూ.1.50 లక్షల వద్ద ఊగిసలాడుతున్నాయి. అయితే ఇండియాలో గోల్డ్ అంటేనే ప్రజలకు సెంటిమెంట్. పంక్షన్లు, పండుగలు ఏదైనా మెడలో బంగారం ఉండాల్సిందే. ధరలు పెరిగిన క్రమంలో బంగారం కొనుగోలు చేసేందుకు చాలామంది వెనకడుగు వేస్తున్నారు. ఇలాంటి సమయాల్లో కొన్నిచోట్ల మోసాలు కూడా జరుగుతున్నాయి. నకిలీ లేదా నాసిరకం బంగారాన్ని విక్రయించడం లాంటివి చోటుచేసుకుంటున్నాయి. కొన్నిసార్లు ధరించిన బంగారం నల్లబడుతుందని చాలామంది చెబుతుంటారు. అసలు బంగారం నిజంగానే నల్లబడుతుందా..? దీనికి రీజన్ ఏంటి..? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

నల్లగా అయితే నకిలీదా..?

మీరు ధరించిన బంగారం నల్లగా మారిందని ఆందోళన పడుతున్నారా..? నకిలీ బంగారం అనుకుని అయోమయానికి గురవుతున్నారా..? అయితే గోల్డ్ కొంతకాలం తర్వాత నల్లబడుతుందని పరీక్షల్లో తేలింది. 24 క్యారెట్ల బంగారం నల్లబడదు. అయితే అది మృదువుగా ఉండటం వల్ల ధరించలేము. దీంతో ఆభరణాలు తయారుచేసే సమయంలో వాటిల్లో రాగి, వెండి, జింక్ లాంటివి కలుపుతారు. ఈ లోహాలు గాలిలోని ఆక్సిజన్, తేమ, చెమటకు ప్రభావితం అవుతాయి. దీని వల్ల ఆక్సీకరణం జరిగి ఆభరణం ఉపరితలంపై నల్లటి పొర ఏర్పడుతుంది.

కారణాలు ఏంటంటే..?

చెమటలోని అధిక అమ్లత్వం గోల్డ్‌తో కలవడం వల్ల చర్య జరుగుతుంది. దీని వల్ల ఆభరణాలు నల్లగా మారుతాయి. ఇక గాలి కాలుష్యం, అధిక సల్ఫర్ బంగారాన్ని నల్లగా మారుస్తుంది. ఇక దుమ్ము, ధూళి, సబ్బు మలినాలు వంటివి కాలక్రమేణా బంగారాన్ని నల్లగా మారుస్తాయి. ఇక పెర్ఫ్యూమ్స్, లోషన్లు, మేకప్, హెయిర్ స్ప్రేలోని రసాయనాలు గోల్డ్‌ను నల్లగా మారుస్తాయి. మీరు ఇంట్లోనే ఉండి నల్లగా అయిన బంగారాన్ని మెరిసేలా చేసుకోవచ్చు. గోరువెచ్చని నీటిలో కొద్దిగా డిష్ సెప్ కలపండి. అందులో ఆభరణాన్ని 20 నిమిషాల పాటు నానబెట్టండి. ఆ తర్వాత మెత్తని టూత్ బ్రష్‌తో మెల్లగా రుద్దండి. దీని వల్ల నలుపు పోతుంది. ఇక బేకింగ్ సోడా, నీటితో చేసిన పేస్ట్ రుద్దడం వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. ఇక మీరు నకిలీ బంగారాన్ని ఎలా గుర్తించాలంటే.. నిజమైన బంగారం బరువు వల్ల నీటిలో వేస్తే వెంటనే మునిగిపోతుంది. అదే ఇతర లోహాలు కలిపిన బంగారం తేలియాడుతూ ఉంటుంది. ఇక నిజమైన బంగారం అయస్కాంతానికి ఆకర్షించబడదు. అదే ఆయస్కాంతానికి అతుక్కుపోతుంటే బంగారంలో ఇతర లోహాలు కలిపినట్లు అర్థం చేసుకోవచ్చు.

పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి భారీ గుడ్ న్యూస్ ఇంటి వద్ద నుంచే యాక్టివేట్ చేసుకోవచ్చు ఎలా అంటే..?



పీఎఫ్ అకౌంట్ సేవల్లో వేగం పెరగనుంది. ఇప్పటివరకు పాత పీఎఫ్ అకౌంట్‌ను తిరిగి తెచ్చుకోవడం, యాక్టివేట్ చేసుకోవడానికి కిష్టతరమైన ప్రక్రియ ఉండేది. కానీ ఇప్పటినుంచి ఆన్‌లైన్ ద్వారా సులువుగా కనిపెట్టడంతో పాటు యాక్టివ్ చేసుకోవచ్చు. అనంతరం సులువుగా డబ్బులు విత్ డ్రా చేసుకోవచ్చు. మీరు పీఎఫ్ అకౌంట్‌ను మూడేళ్ల పాటు వాడకపోతే సిస్టమ్ ఆటోమేటిక్‌గా ఇనాక్టివ్ చేస్తుంది. మూడేళ్ల పాటు మీ అకౌంట్‌లో ఎలాంటి కాంట్రిబ్యూషన్ జమ కాకపోయినా, క్లెయిమ్స్ కోసం రిక్వెస్ట్‌లు పెట్టకపోయినా అకౌంట్ ఇనాక్టివ్ అవుతుంది. ఇలాంటి సమయంలో మీ అకౌంట్లోని డబ్బు తీసుకోవాలన్నా సాధ్యం పడదు. తిరిగి అకౌంట్‌ను యాక్టివ్ చేసుకుంటేనే డబ్బులు తిరిగి తీసుకోవచ్చు. మీరు ఇక నుంచి ఇంటి వద్దనే మొబైల్ ద్వారా అకౌంట్‌ను తిరిగి యాక్టివ్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఇ-ప్రాప్తి అనే పోర్టల్‌ను కేంద్రం తీసుకొస్తుంది. త్వరలోనే దీనిని తీసుకురానున్నట్లు ఇటీవల కేంద్ర ఉపాధి, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రకటించారు. పాత అకౌంట్లలో నిలిచిపోయిన డబ్బులను తిరిగి పొందటంలో ఇబ్బందులు పడుతున్న లక్షలాదిమంది ఖాతాదారులకు ఇది ఉపశమనం కలిగించే విషయమని చెప్పవచ్చు.

ఇంటి వద్ద నుంచే యాక్టివేట్

ఆధార్ ద్వారా ఖాతాదారులు పాత పీఎఫ్ అకౌంట్లను గుర్తించవచ్చు. అలాగే వాటిల్లో ఉన్న నగదును విత్ డ్రా చేసుకోవచ్చు. ఇంటి వద్ద నుంచే అకౌంట్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు పాత పీఎఫ్ అకౌంట్లను యాక్టివేట్ చేసుకోవాలన్నా లేదా అమౌంట్ క్లెయిమ్ చేసుకోవాలన్నా పాత యజమాని నుంచి ఆమోదం పొందాల్సి వచ్చేది. అలాగే పేపర్ వర్క్ కూడా చాలా ఉండేది. పాత కంపెనీలు మూతపడటం, మద్దతు ఇవ్వడంలో నిరాకరించడం వల్ల ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇప్పుడు కొత్తగా రానున్న ఇ-ప్రాప్తి వెబ్‌సైట్ యాజమాన్యాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఉద్యోగులు తమ ఆధార్ ఉపయోగించి నేరుగా పాత పీఎఫ్ అకౌంట్లను యాక్టివేట్ చేసుకోవచ్చు.

హోర్ముజ్ వ్యూహాన్ని ఛేదించిన తొలి నౌక 'సర్వశక్తి'

సంక్షోభ జలాల్లో భారత్ సాహసోపేత ప్రయాణం!

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇంధన భద్రత విషయంలో భారతదేశం ఒక కీలక విజయాన్ని అందుకుంది. అమెరికా ఆంక్షలు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న హోర్ముజ్ జలసంధిని భారత ఎల్‌పీజీ ట్యాంకర్ 'సర్వశక్తి' విజయవంతంగా దాటింది. దాదాపుగా నౌకల రాకపోకలు నిలిచిపోయిన ఈ ప్రమాదకర మార్గంలో, 45,000 టన్నుల గ్యాస్‌తో ఈ నౌక ప్రయాణించడం దేశీయ ఇంధన సంక్షోభానికి ఒక ఆశాకిరణంగా మారింది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇంధన భద్రత విషయంలో భారతదేశం ఒక కీలక విజయాన్ని అందుకుంది. అమెరికా ఆంక్షలు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న హోర్ముజ్ జలసంధిని భారత ఎల్‌పీజీ ట్యాంకర్ 'సర్వశక్తి' విజయవంతంగా దాటింది. దాదాపుగా నౌకల రాకపోకలు నిలిచిపోయిన ఈ ప్రమాదకర మార్గంలో, 45,000 టన్నుల గ్యాస్‌తో ఈ నౌక ప్రయాణించడం దేశీయ ఇంధన సంక్షోభానికి ఒక ఆశాకిరణంగా మారింది. మార్షల్ దీవుల జెండాతో పయనిస్తున్న 'సర్వశక్తి', ఇరాన్‌లోని లారాక్, ఖేమ్మ దీవులకు సమీపంగా ప్రయాణించింది. ఇరాన్ నిర్దేశించిన ప్రత్యేక మార్గాన్ని అనుసరిస్తూ శనివారం (మే 02) ఒమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించింది. ఈ నౌకలో 18 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో, తమ నౌకల్లో భారతీయులు ఉన్నారనే సమాచారాన్ని బహిరంగంగా ప్రసారం చేయడం ఇప్పుడు ఒక తప్పనిసరి భద్రతా చర్యగా మారింది. ఫిబ్రవరిలో పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశించిన ఈ నౌక, దుబాయ్ సమీపంలో 'షిప్-టు-షిప్' పద్ధతిలో సరుకును సేకరించింది. అయితే, ఎలక్ట్రానిక్ అంతరాయాల కారణంగా ఓడ ఖచ్చితమైన ఉనికిని గుర్తించడం సవాలుగా మారింది. ఇదిలావుంటే, ప్రస్తుతం భారత్ తీవ్రమైన ఎల్‌పీజీ కొరతను ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఎల్‌పీజీ వినియోగదారుగా ఉన్న భారత్‌లో, మధ్యప్రాచ్యం నుండి సరఫరా నిలిచిపోవడంతో గ్యాస్ సిలిండర్ల కోసం వినియోగదారులు బారులు తీరుతున్నారు. దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని రోజుకు 54,000 టన్నులకు పెంచినప్పటికీ, వినియోగం 80,000 టన్నులుగా ఉంది. ఈ లోటును పూడ్చేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ సంస్థలు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నాయి. 'సర్వశక్తి' మోసుకొస్తున్న సరుకు విశాఖపట్నం టెర్మినల్‌కు చేరడమే లక్ష్యంగా పెట్టుకుంది. హోర్ముజ్ జలసంధిలో గతంలో 'దేశ్ గరిమ' వంటి నౌకలు ట్రాన్స్‌పాండర్లను ఆపివేసి తృటిలో ప్రమాదాల నుండి తప్పించుకున్నాయి. ఏప్రిల్‌లో పరిస్థితి మరింత విషమించి, నౌకలపై కాల్పులు జరిగిన తరుణంలో భారత్ తన దౌత్య మార్గాలను ఉపయోగించింది. టెహ్రాన్‌తో జరిపిన చర్చల ఫలితంగా ఇప్పటికే ఎనిమిది నౌకలను దారి మళ్లించడంలో భారత్ సఫలమైంది. అమెరికా దిగ్బంధనం తర్వాత ఈ మార్గం గుండా ప్రయాణించిన తొలి ట్యాంకర్‌గా 'సర్వశక్తి' నిలిచింది. ఇది కేవలం ఒక నౌక ప్రయాణం మాత్రమే కాదు, అంతర్జాతీయ సంక్షోభాల మధ్య తన ఇంధన అవసరాలను తీర్చుకోవడంలో భారతదేశం ప్రదర్శిస్తున్న పట్టుదలకు, దౌత్య చాకచక్యానికి నిదర్శనం. విశాఖ తీరానికి ఈ నౌక చేరడం కోట్లాది భారతీయ కుటుంబాల వంటగదులకు భరోసానివ్వనుంది.

రైలు ఆలస్యమైనందుకు ప్రయాణికుడికి రూ.1.25 లక్షలు చెల్లించిన రైల్వే.. అసలేమైందంటే..!

ఫోరం ఆదేశించిన విధంగా 30 రోజులలోగా రైల్వేలు ఉత్తర్వును అమలు చేయడంలో విఫలమవడంతో మొత్తం బాధ్యత గణనీయంగా పెరిగింది. ఉత్తర్వును పాటించని ప్రతి రోజుకు రూ.500 అదనపు జరిమానా చెల్లించాలని కూడా ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఈ నివేదిక ప్రకారం.. రైలు టిక్కెట్టు బుక్ చేసుకున్న వ్యక్తికి తమ గమ్యస్థానానికి సమయానికి చేరుకునే హక్కు ఉంటుంది. అయితే, రైలు గంటల తరబడి ఆలస్యంగా వచ్చి, ఆ జాప్యం కారణంగా ప్రయాణికుడు నష్టపోతే, రైల్వేలు వారికి నష్టపరిహారం చెల్లించాలి. ఒడిశాలోని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (బలంగీర్) ఇదే విధమైన తీర్పును జారీ చేసింది.

అసలేమైంది..?

హెచ్‌టిలోని ఒక నివేదిక ప్రకారం, ఈ కేసు బోలంగీర్ జిల్లా నివాసి అయిన చండీ ప్రసాద్ ఖమారికి సంబంధించినది. అతను 2024 ఆగస్టు 23న ఝార్సుగూడ నుండి ఒడిశాలోని హౌరాకు వెళ్లే 12129 నంబర్ రైలులో టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. ఆ రైలు ఝార్సుగూడ నుండి రాత్రి 7:50 గంటలకు బయలుదేరి, హౌరాకు తెల్లవారుజామున 3:55 గంటలకు చేరుకుంటుంది. ఈ షెడ్యూల్ ఆధారంగా అతను కోల్‌కతా విమానాశ్రయం నుండి గౌహతికి ఉదయం 8:05 గంటలకు బయలుదేరే విమాన టిక్కెట్‌ను బుక్ చేసుకున్నాడు. అంటే అతనికి నాలుగు గంటలకు పైగా అదనపు సమయం ఉంది.

రైలు ఆలస్యంగా వచ్చింది:

ప్రయాణం చేయాల్సిన రోజున రైలు ఝార్సుగూడ నుండి రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది. ఉదయానికి అది హౌరా చేరుకునేసరికి ఏడు గంటలు ఆలస్యమైంది. ఇలాంటి పరిస్థితిలో అతను విమానాన్ని మిస్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఖమారి గౌహతికి వెళ్లే మరో విమానంలో టిక్కెట్టు బుక్ చేసుకున్నాడు. కానీ అది చాలా ఖరీదైనదిగా తేలింది. ఇక మానసిక వేదన అనేది వేరే విషయం. దీని తర్వాత, నష్టానికి పరిహారం చెల్లించమని కోరుతూ అతను రైల్వేకు లేఖలు రాశాడు . అనేకసార్లు లేఖలు రాసినప్పటికీ రైల్వే అతనికి నష్టపరిహారం చెల్లించలేదు. దీంతో అతను నిరాశ చెంది వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించాడు.

రైల్వే ఏం చెబుతోంది?

వినియోగదారుల ఫోరమ్‌లో రైల్వే అధికారులు, ఇండియన్ రైల్వే కాన్ఫరెన్స్ అసోసియేషన్ కోచింగ్ టారిఫ్ నిబంధనల ప్రకారం రైలు సమయపాలనకు హామీ లేదని, కార్యాచరణ కారణాల వల్ల రైళ్లు ఆలస్యం కావచ్చని వాదించారు. ప్రయాణంలోని కొన్ని భాగాలు తమ అధికార పరిధిలోకి రావని కూడా వారు పేర్కొన్నారు. రైల్వే వాదనలను జిల్లా వినియోగదారుల ఫోరమ్ తిరస్కరించింది. రైల్వే ఒక ఏకీకృత ప్రజా వినియోగ సేవ కాబట్టి, దాని కార్యకలాపాల ప్రాంతం వల్ల కలిగే రైలు ఆలస్యాలకు ఆ ఆలస్యం తమ నియంత్రణకు మించినదని నిరూపించనంత వరకు రైల్వేనే బాధ్యత వహించాలని ఫోరం పేర్కొంది. నార్త్ వెస్ట్రన్ రైల్వే, ఇతరులు వర్సెస్ సంజయ్ శుక్లా కేసులో సుప్రీంకోర్టు తీర్పును ఉటంకిస్తూ, బాధ్యత నుండి తప్పించుకోవాలంటే రైల్వే అధికారులు ఆ ఆలస్యం అనివార్యమని, తమ నియంత్రణకు మించినదని నిరూపించాల్సి ఉంటుందని ఫోరం పేర్కొంది. ఆ ఆలస్యం అసాధారణ పరిస్థితుల కారణంగా జరిగిందని నిరూపించడానికి రైల్వే ఎటువంటి ఆధారాలు చూపలేదని వినియోగదారుల ఫోరం తెలిపింది.

అది తన తీర్పును ఇచ్చింది

ఈ కేసులో "రైలు సర్వీసులో విపరీతమైన ఆలస్యం కారణంగా ఫిర్యాదుదారుడు తన విమానాన్ని కోల్పోయి, అపారమైన నష్టాన్ని, మానసిక వేదనను అనుభవించాడు" అని ఫోరం పేర్కొంది. ఈ ఆలస్యం పరిణామాలకు రైల్వేలు ఉమ్మడిగా, విడివిడిగా బాధ్యత వహించాలని ఫోరం తెలిపింది. విమానం కోల్పోవడం, తిరిగి బుకింగ్ చేసుకోవడం వల్ల కలిగిన నష్టానికి రూ. 20,000, మానసిక వేదన, వేధింపులకు రూ.30,000, వ్యాజ్యపు ఖర్చులను భరించడానికి రూ. 5,000 చెల్లించాలని ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఫోరం ఆదేశించిన విధంగా 30 రోజులలోగా రైల్వేలు ఉత్తర్వును అమలు చేయడంలో విఫలమవడంతో మొత్తం బాధ్యత గణనీయంగా పెరిగింది. ఉత్తర్వును పాటించని ప్రతి రోజుకు రూ.500 అదనపు జరిమానా చెల్లించాలని కూడా ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఈ నివేదిక ప్రకారం, 200 రోజులకు పైగా ఉత్తర్వు అమలు కాకపోవడంతో సుమారు రూ.1.3 లక్షల జరిమానా పేరుకుపోయింది. ప్రయాణికుడు ఏప్రిల్ 19న సదరు మొత్తాన్ని అందుకున్నాడు.

వామ్మో వచ్చే 5 ఏళ్లలో బంగారం ధర అంత పెరుగుతుందా ఈ లెక్కలు చూస్తే మైండ్ బ్లాంకే..

బంగారం అంటే భారతీయులకు ఆదుకునే నిజమైన నేస్తం. ప్రస్తుతం బంగారం ధరలు కొంత తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకుంటున్న సామాన్యులకు.. డాయిష్ బ్యాంక్ షాకింగ్ నివేదిక ఇప్పుడు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వచ్చే ఐదేళ్లలో బంగారం ధర ఏకంగా 80 శాతం పెరగబోతోందన్న అంచనాలు గుబులు రేపుతున్నాయి. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.. బంగారం.. భారతీయులకు కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, ఒక సురక్షితమైన పెట్టుబడి. గత కొన్ని నెలలుగా ఒక నిర్దిష్ట పరిధిలోనే కదులుతున్న బంగారం ధరలు, త్వరలోనే రాకెట్ వేగంతో దూసుకెళ్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జర్మనీకి చెందిన అంతర్జాతీయ పెట్టుబడి బ్యాంక్ డాయిష్ బ్యాంక్ విడుదల చేసిన తాజా నివేదిక ఇప్పుడు ప్రపంచ మార్కెట్లలో ప్రకంపనలు సృష్టిస్తోంది. గత ఏడాది అక్టోబర్ నుండి ఈ ఏడాది జనవరి వరకు ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టించిన బంగారం ధరలు, ఆ తర్వాత కొంత తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం చెన్నై మార్కెట్‌లో 8 గ్రాములు బంగారం ధర రూ.1.20 లక్షల లోపే ఉంది. అయితే ఇది కేవలం తుఫాను ముందు వచ్చే నిశబ్దం మాత్రమేనని డాయిష్ బ్యాంక్ అంచనా వేస్తోంది. వచ్చే ఐదేళ్లలో బంగారం ధర ఏకంగా 80 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఆ బ్యాంక్ విశ్లేషించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక ఔన్స్ బంగారం ధర సుమారు 4,600 డాలర్లుగా ఉంటే, అది ఐదేళ్లలో 8,000 డాలర్లకు చేరుకుంటుందని ఈ నివేదిక సారాంశం. ఈ లెక్కన మన దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.15, 093 ఉండగా, అది భవిష్యత్తులో రూ. 25,000 వరకు వెళ్లవచ్చు. అంటే ఒక 8 గ్రాములు బంగారం ధర రూ. 2 లక్షల భారీ మైలురాయిని చేరుకోవడం ఖాయమని తెలుస్తోంది.

ధరలు ఎందుకు పెరుగుతాయి?

కేంద్ర బ్యాంకుల బంగారు వేట

ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు తమ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటాను భారీగా పెంచుకోనున్నాయి. ప్రస్తుతం ఉన్న 30శాతం నుండి 40శాతం వరకు నిల్వలను పెంచుకోవాలని బ్యాంకులు భావిస్తున్నాయి. దీనివల్ల మార్కెట్‌లో బంగారం కొనుగోళ్లు విపరీతంగా పెరిగి, ధరలకు రెక్కలు వస్తాయి.

డాలర్‌కు ప్రత్యామ్నాయంగా..

అమెరికా వంటి దేశాలు విధిస్తున్న ఆర్థిక ఆంక్షల నుండి రక్షణ పొందేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాయి. అమెరికా డాలర్ నిల్వలను 60శాతం నుండి 40శాతంకి తగ్గించుకుని, ఆ నిధులతో సురక్షితమైన బంగారాన్ని కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నాయి.

కొత్త దేశాల మధ్య పోటీ

గతంలో కేవలం భారత్, చైనా, రష్యా, టర్కీలు మాత్రమే బంగారం కొనుగోళ్లలో ముందుండేవి. కానీ ఇప్పుడు కజకిస్తాన్, సౌదీ అరేబియా, ఖతార్ వంటి దేశాలు కూడా భారీ ఎత్తున బంగారాన్ని నిల్వ చేయడం ప్రారంభించాయి. ఈ కొత్త దేశాల పోటీ కూడా ధరల పెరుగుదలకు ప్రధాన కారణం కానుంది.కాగా అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆర్థిక మార్పుల దృష్ట్యా, బంగారం వైపు ప్రపంచం మొత్తం చూపు సారిస్తోంది. ఐదేళ్లలో బంగారం ధర 80శాతం పెరుగుతుందన్న అంచనాలు నిజమైతే, సామాన్యులకు పసిడి ఆభరణాలు మరింత భారమయ్యే అవకాశం ఉంది. కానీ పెట్టుబడి కోణంలో చూసే వారికి మాత్రం ఇది ఒక గొప్ప అవకాశంగా మారనుంది.

మీ పిల్లల్లో ఈ లక్షణాలు ఉన్నాయా -

అయితే పోషకాహార లోపం ఉన్నట్టేనట!

పోషకాహార లోపంతో అనేక సమస్యలు వస్తాయంటున్న నిపుణులు - ఇలా సెట్ చేయాలని సూచన

పిల్లలు ఆరోగ్యంగా ఉంటూ, ఎత్తుకు తగ్గ బరువు పెరగాలంటే పోషకాహారం తప్పనిసరి. ఎదిగే వయసులో పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పేరెంట్స్ సమతుల ఆహారం అందించాలి. ఈ క్రమంలో కొన్ని లక్షణాలు ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. తద్వారా సమస్యను ముందే పరిష్కరించుకోచ్చని అంటున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం! కుంగుబాటు : ప్రస్తుతం చాలా మందిని ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు వేధిస్తున్నాయి. వీరిలో పిల్లలూ కూడా ఉంటున్నారు. అయితే, ఈ సమస్యలకు పోషకాహార లోపం కూడా కారణమంటున్నారు నిపుణులు. ప్రొటీన్లు మెదడు పనితీరును కూడా ప్రభావితం చేస్తుంటాయని చెబుతున్నారు. మనం తీసుకునే ఆహారంలో ఇవి లోపించినప్పుడు ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. కాబట్టి, పిల్లలకిచ్చే ఆహారంలో ప్రొటీన్లు తగినంతగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. హుషారుగా ఉన్నారా : పిల్లలు ఎప్పుడు హుషారుగా ఉంటారు. ఎంతసేపు అయినా అలుపు లేకుండా ఆడుకుంటారు. కానీ, ఆహారం దగ్గరకు వచ్చేసరికి తక్కువగా తింటారు. కానీ, ఇలాంటి వారిలో అరుగుదల సమస్యలు ఉండే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. దీనికి శరీరం పోషకాలను గ్రహించలేకపోవడమే ప్రధాన కారణంగా చెబుతున్నారు. జంక్‌ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు ఉపయోగించడం వల్ల కూడా ఈ సమస్యలు రావచ్చని తెలియజేస్తున్నారు. కాబట్టి, వాటిని సాధ్యమైనంత మేరకు తగ్గించి పెరుగు, మజ్జిగ, బొప్పాయి వంటి ఆహార పదార్థాలను అందించాలని పేర్కొంటున్నారు. తరుచుగా ఫ్లూ వస్తుంటే : కొంతమంది పిల్లలకు రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. దీంతో వారు తరుచూ ఫ్లూ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారట. ఇలాంటి వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలంటున్నారు నిపుణులు. అంతే కాకుండా, శరీరానికి కావాల్సిన పోషకాలను సమపాళ్లలో తీసుకోవాలని సూచిస్తున్నారు. సాధ్యమైనంత వరకు బయటి ఆహారానికి దూరంగా ఉండాలని సలహా ఇస్తున్నారు. తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేస్తున్నారు. పోషకాహార లోపం వల్ల తరచుగా అనారోగ్యానికి గురికావడం, కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని అష్ట్రం.బని పేర్కొంది. ఊబకాయం : ఈ రోజుల్లో చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఒబెసిటీతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి పోషకాహార లోపం కూడా ఓ కారణమంటున్నారు నిపుణులు. తీసుకునే ఆహారంలో సరిపడ పోషకాలు లభించనప్పుడు ఏదో ఒకటి తినాలనిపిస్తుంటుందని చెబుతున్నారు. దీంతో ఎక్కువ మొత్తంలో ఆహారం తీసుకుంటారని పేర్కొంటున్నారు. దీనివల్ల ఒబెసిటీ వచ్చే అవకాశం ఉంటుందని వివరిస్తున్నారు. కాబట్టి, పిల్లలకు అందించే ఆహారంలో స్థూల, సూక్ష్మ పోషకాలన్నీ లభించేలా జాగ్రత్త పడాలని సలహా ఇస్తున్నారు. పోషకాహార లోపం వల్ల ఊబకాయం, అనుకోకుండా బరువు తగ్గడం, తినడం, తాగడంపై ఆసక్తి లేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంది. నీరసపడుతున్నారా : పోషకాల్లో విటమిన్ డి, క్యాల్షియం ఎంతో ముఖ్యమైనవి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి సరిపడా మోతాదులో శరీరానికి అందకపోతే కండరాల నొప్పి, ఎముకలు బలహీనంగా మారతాయని అంటున్నారు. అలాగే, చిన్న పనికే నీరసపడిపోతుంటారని తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో విటమిన్ డి ఆహార పదార్థాల్లో కంటే సూర్మరశ్మి ద్వారానే శరీరానికి ఎక్కువగా లభిస్తుందని పేర్కొంటున్నారు. ఎదిగే పిల్లలకు ఇది ఎంతో అవసరమని సూచిస్తున్నారు. కాబట్టి, ఈ విషయంలో జాగ్రత్త వహించాలంటున్నారు. విటమిన్ డి లోపం నివారణ, చికిత్స కోసం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య రోజుకు 15 నుంచి 30 నిమిషాల పాటు సహజ సూర్యరశ్మిని తీసుకోవడం ఉత్తమం అని పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

మీ పిల్లలు ఆటిజంతో బాధపడుతున్నారా

ఈ జాగ్రత్తలు తీసుకుంటే మంచిదంటున్న నిపుణులు!

ఆటిజం పిల్లల్లో తల్లిదండ్రుల పాత్ర కీలకం - వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలంటున్న నిపుణులు!

పేరు పెట్టి పిలిచినా పలకకపోవడం, ఐ కాంటాక్ట్ సరిగా లేకపోవడం, వారి వైపు చూసి నవ్వినప్పుడు తిరిగి నవ్వకపోవడం వంటి లక్షణాలు ఆటిజం సమస్య ఉన్న పిల్లల్లో కనిపిస్తుంటాయి. పిల్లలకు వయసుకు తగ్గట్టు మానసిక ఎదుగుదల లేకపోవడాన్ని 'ఆటిజమ్' అని పిలుస్తారు. ఇదొక నాడీ సంబంధ రుగ్మత అని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆటిజం ప్రారంభ సంకేతాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం! పిల్లల్లో ఆటిజం : ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది పిల్లల సామాజిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్, ప్రవర్తనపై ప్రభావం చూపుతుందంటున్నారు నిపుణులు. దీని లక్షణాలు అందరికీ ఒకేలాగా ఉండవని చెబుతున్నారు. అందుకే దీనిని 'స్పెక్ట్రమ్' అని పిలుస్తారు. ఈ క్రమంలో పిల్లలలో ఆటిజం ప్రారంభ సంకేతాలను గుర్తించడం చాలా ముఖ్యమంటున్నారు. దీనికి సకాలంలో సరైన చికిత్స అందించడానికి, పిల్లల అభివృద్ధిలో గణనీయమైన మార్పు తీసుకురావడానికి సహాయపడుతుందని పేర్కొంటున్నారు. ఎదుటివారి మాటల్నీ, హావభావాల్నీ అర్థం చేసుకోకపోవడం, మేధోవికాసం లేకపోవడం, చేసిన పనిని పదే పదే చేయడం, మాటలు మాట్లాడటంలో తడబాటు, ఉద్వేగాల్ని అదుపుచేయలేకపోవడం ఇలా అనేక సమస్యల్ని కలిపే ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అంటారని పేర్కొంది. మాటలు ఆలస్యంగా రావడం : పేరెంట్స్ ఫస్ట్ గమనించే మొదటి సంకేతాలలో ఒకటి మాటలు ఆలస్యంగా రావడం. ఆటిజం ఉన్న పిల్లలు పదాలను పలకడానికి లేదా వాక్యాలను ఉపయోగించడానికి ఇబ్బంది పడవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇతరులతో ఆశించిన విధంగా సంభాషించలేకపోవచ్చని అంటున్నారు. ఐ కాంటాక్ట్ సరిగా లేకపోవడం : ఆటిజం ఉన్న పిల్లలు తరచూ ఇతరులతో కలవడానికి ఇబ్బంది పడతారు. వారు సరిగా కాంటాక్ట్ ఇవ్వలేకపోవడం, ఇతరులతో ఆడుకోవడంలో తక్కువ ఆసక్తిని చూపవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే, సామాజిక సంకేతాలను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడవచ్చంటున్నారు. వారి ప్రవర్తన : చేతులను అటూ ఇటూ ఊపడం లేదా కొన్ని వస్తువులనే నిరంతరం చూస్తూ ఉండటం వంటి పునరావృత చర్యలు ఆటిజం ఉన్న పిల్లలలో సాధారణంగా కనిపిస్తాయంటున్నారు నిపుణులు. ఈ ప్రవర్తనలు తరుచూ సెన్సరీ ప్రాసెసింగ్ డిజార్డర్‌కు సంకేతం కావచ్చని చెబుతున్నారు. ఎలాంటి ఆసక్తి లేకపోవడం : ఆటిజం ఉన్న పిల్లలు ఒంటరిగా ఆడుకోవడానికి ఇష్టపడతారని నిపుణులు చెబుతున్నారు. ఇతరులతో కలిసి ఆడుకోవడం లేదా బొమ్మలతో ఆడుకోవడానికి తక్కువ ఆసక్తిని చూపవచ్చని తెలియజేస్తున్నారు. సెన్సరీ సెన్సిటివిటీస్ : ఆటిజం ఉన్న చాలామంది పిల్లలు కాంతి, శబ్దాలు, స్పర్శ లేదా కొన్ని ఆహార పదార్థాల వాసనల వంటి ఇంద్రియ ప్రేరణల పట్ల అధిక సున్నితత్వాన్ని కలిగి ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఈ సున్నితత్వం వారిని తీవ్ర అసహనానికి లేదా ఆందోళనతో కూడిన ప్రవర్తనకు గురిచేస్తుందని అంటున్నారు. పేరెంట్స్ తీసుకోవాల్సిన జాగ్రత్తలు : ముందస్తుగా గుర్తించడం : పిల్లలలో ఆటిజం లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే.. వ్యాధి నిర్ధారణ, చికిత్స అవసరమంటున్నారు నిపుణులు. ఎంత త్వరగా వ్యాధిని గుర్తిస్తే, అంత త్వరగా వారు సామాజిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్, వారి అభివృద్ధిని మెరుగుపరచుకోవడానికి సహాయపడే థెరపీల ద్వారా ప్రయోజనం పొందవచ్చని సూచిస్తున్నారు. ఆటిజం స్పెక్ట్రమ్ రుగ్మతకు చికిత్స లేదని, కానీ ప్రీస్కూల్ సంవత్సరాల్లోనే చికిత్స పొందడం వల్ల ఈ పరిస్థితి ఉన్న చాలా మంది పిల్లల జీవితాల్లో పెద్ద మార్పు వస్తుందని పేర్కొంది ఓపికగా ఉండటం : ఆటిజం ఉన్న పిల్లలకు ప్రత్యేక విద్యా వ్యూహాలు, థెరపీలు అవసరం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, తల్లిదండ్రులు ఓపికగా ఉండటం, క్రమబద్ధమైన వాతావరణాన్ని కల్పించడం, నిపుణుల మార్గదర్శకత్వాన్ని పొందడం చాలా ముఖ్యమని సలహా ఇస్తున్నారు. ॰ూణ ఉన్న పిల్లలలో బలహీనత స్థాయిలను తగ్గించడంలో ఆటల వినియోగం ప్రభావవంతంగా ఉంటుందని దీవీజ పేర్కొంది. థెరపీలు : అప్లైడ్ బిహేవియర్ అనాలిసిస్ స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ వంటి వివిధ రకాల చికిత్సలు పిల్లల నైపుణ్యాలను, జీవన నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పిల్లలలో ఆటిజం ప్రారంభ సంకేతాలను గుర్తించడం, సకాలంలో స్పందించడం, వారి ఎదుగుదల, అభివృద్ధికి బలమైన పునాది అని నిపుణులు చెబుతున్నారు. పేరెంట్స్ ఈ విషయంపై అవగాహన పెంచుకోవాలంటున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం.

50 రూపాయలతో ఇంట్లోనే కిస్మిస్.. చాలా ఈజీగా..

బయట ఎక్కువ ఖర్చు పెట్టి కొనే ఎండు ద్రాక్ష(కిస్‌మిస్)ను ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. 50 రూపాయల ఖర్చుతో ద్రాక్షను శుభ్రం చేసి, ఇడ్లీ కుక్కర్‌లో ఆవిరి పట్టి, నాలుగు రోజులు ఎండబెడితే రుచికరమైన, సహజసిద్ధమైన కిస్మిస్ సిద్ధమవుతుంది. ఇది తక్కువ ఖర్చుతో కూడిన, నమ్మకమైన పద్ధతి.

ఎండు ద్రాక్షను బయట మార్కెట్‌లో కొనుగోలు చేయడానికి బోలెడంత డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుంది. అయితే, ద్రాక్ష పండ్లు అందుబాటులో ఉండే సీజన్‌లో, కేవలం 50 రూపాయల వంటి తక్కువ ఖర్చుతో ఇంట్లోనే నాణ్యమైన, రుచికరమైన ఎండు ద్రాక్షను తయారు చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ చాలా సులభం. ఎటువంటి సంక్లిష్టమైన పరికరాలు అవసరం లేదు.

ద్రాక్ష ఎంపిక, శుభ్రపరచడం:

ముందుగా, ఒక కిలో ఆకుపచ్చ ద్రాక్షను ఎంచుకోవాలి. ద్రాక్షను శుభ్రపరచడం చాలా ముఖ్యం, ఎందుకంటే వాటిపై తరచుగా పురుగు మందులను స్ప్రే చేస్తూ ఉంటారు. కాబట్టి, వీటిని కనీసం నాలుగు సార్లు శుభ్రమైన నీటితో కడగాలి. మరింత ప్రభావవంతంగా శుభ్రం చేయడానికి, ద్రాక్షను కొద్దిగా ఉప్పు కలిపిన నీటిలో పది నిమిషాలు నానబెట్టి, ఆ తర్వాత రుద్ది కడిగి, పూర్తిగా ఆరనివ్వాలి. ఈ దశ ద్రాక్షను ఆరోగ్యకరమైన రీతిలో ఎండు ద్రాక్షగా మార్చడానికి కీలకమైనది.

ఆవిరి పట్టడం

ద్రాక్షను ఆవిరి పట్టడానికి ఇంట్లో సులభంగా అందుబాటులో ఉండే ఇడ్లీ కుక్కర్‌ను ఉపయోగించవచ్చు. ఇడ్లీ కుక్కర్ అడుగు భాగాన సుమారు ఒకటిన్నర గ్లాసుల నీటిని పోయాలి. ఆ తర్వాత, శుభ్రం చేసిన ద్రాక్షను ఇడ్లీ ప్లేట్లలో ఒకదానికొకటి అంటుకోకుండా జాగ్రత్తగా అమర్చాలి. ఇడ్లీ ప్లేట్లు నిండిన తర్వాత, వాటిని కుక్కర్‌లో సెట్ చేసి, మూత పెట్టాలి. కుక్కర్ మూత పెట్టిన తర్వాత, మధ్యస్థ మంట మీద ఏడు నుంచి పది నిమిషాల పాటు ద్రాక్షను ఆవిరి పట్టనివ్వాలి. వీడియోలో చూపిన విధంగా, ద్రాక్ష ఉడికిన తర్వాత మెల్లగా తీసి, పూర్తిగా చల్లారే వరకు పక్కన పెట్టుకోవాలి. పూర్తిగా చల్లారకపోతే ద్రాక్ష విరిగిపోయే అవకాశం ఉంది. ఎండబెట్టడం: ఉడికిన ద్రాక్ష పూర్తిగా చల్లారిన తర్వాత, ఎండబెట్టే ప్రక్రియను ప్రారంభించాలి. దీని కోసం, ఒక వెడల్పాటి బేసిన్ లేదా ప్లాస్టిక్ కవర్‌ను తీసుకోవాలి. దానిపై శుభ్రమైన, పల్చటి కాటన్ క్లాత్‌ను పరచాలి. ఆవిరి పట్టిన ద్రాక్షను ఒక్కొక్కటిగా విడదీస్తూ, ఒకదానికొకటి అంటుకోకుండా కాటన్ క్లాత్‌పై అమర్చాలి. ఈ విధంగా అమర్చిన ద్రాక్షను బాగా ఎండగా ఉన్న ప్రదేశంలో నాలుగు రోజుల పాటు ఎండబెట్టాలి. క్రమం తప్పకుండా ఎండ తగిలేలా చూసుకోవాలి. నాలుగు రోజుల తర్వాత, ద్రాక్ష పూర్తిగా ఎండు ద్రాక్షగా మారి, సంపూర్ణంగా తయారవుతుంది. ఈ పద్ధతి ద్వారా ఇంట్లోనే సులభంగా, పరిశుభ్రంగా, తక్కువ ఖర్చుతో ఎండు ద్రాక్షను తయారు చేసుకోవచ్చు. ఈ ఇంట్లో తయారు చేసుకున్న ఎండు ద్రాక్ష బయట కొనుగోలు చేసే వాటి కంటే నాణ్యంగా, ఆరోగ్యకరంగా ఉంటాయి.

రాత్రంతా పులియబెడితేనే అసలు మ్యాజిక్.. బానెడు పొట్ట మటాష్..

ఈ రాగి జావ రెసిపీ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాల్షియం, ఐరన్, ఫైబర్ సమృద్ధిగా ఉన్న ఈ ఫర్మెంటెడ్ అల్పాహారం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. మట్టి కుండలో తయారుచేసి, పెరుగుతో కలిపి, వేసవిలో రోజూ తీసుకోవడం వల్ల ఉత్తమ ఫలితాలు కలుగుతాయి.

ఆరోగ్యకరమైన, కడుపు నింపే రాగి జావ రెసిపీ, బరువు తగ్గడానికి.. సంపూర్ణ ఆరోగ్యం కోసం ఒక అద్భుతమైన పరిష్కారం. రాగి అంబలిని మన రోజువారీ అల్పాహారంగా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు చేకూరతాయి. ఈ రెసిపీ వేసవి కాలానికి అత్యంత అనుకూలమైనది. రాగి జావ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కాల్షియం, ఐరన్, ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఇది శరీరానికి చాలా మంచిది. కాల్షియం లోపం, ముఖ్యంగా కీళ్ల సమస్యలు, వెన్నెముక నొప్పి ఉన్నవారికి ఒక గ్లాసు రాగి జావ గొప్ప ఉపశమనాన్ని అందిస్తుంది. రాగులు కేవలం ఎముకల ఆరోగ్యానికే కాకుండా, చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తాయి. ఫర్మెంటెడ్ రాగి అంబలి ప్రోబయోటిక్స్‌తో సమృద్ధిగా ఉంటుంది, ఇది గట్ హెల్త్‌కు (జీర్ణవ్యవస్థ ఆరోగ్యం) చాలా మంచిది. ఇది మంచి గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహించి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గట్ హెల్త్ సరిగా లేకపోవడం వల్ల వందలాది సమస్యలు తలెత్తుతాయని, కాబట్టి ఇది ఒక ముఖ్యమైన రెసిపీ అని నిపుణులు తెలియజేశారు. బరువు తగ్గాలనుకునే వారికి, ప్రీ-డయాబెటిక్, డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఇది చాలా మంచిది. అయితే, థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు వారానికి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచించారు.

తయారీ విధానం:

రాగి జావను సంప్రదాయ పద్ధతిలో మట్టి కుండలో తయారుచేయడం మంచిది. రాత్రి పడుకునే ముందు, మట్టి కుండలో నీరు తీసుకొని, అందులో రాగి పిండిని ఉండలు లేకుండా బాగా కలపాలి. రాగి పిండిని మొలకెత్తిన రాగుల నుంచి లేదా సాధారణ రాగుల నుంచి నేరుగా తీసుకోవచ్చు. నీటిని మరిగించి, కొద్దిగా ఉప్పు వేయాలి. తరువాత రాగి పిండి మిశ్రమాన్ని వేసి బాగా మరిగించాలి. మట్టి కుండ కట్టేసిన తర్వాత కూడా రెండు నిమిషాలు ఉడుకుతూనే ఉంటుంది. ఆ తర్వాత చల్లార్చి, మూతపెట్టి దానిపై పల్చని నూలు వస్త్రాన్ని కప్పి రాత్రంతా పులియబెట్టాలి. మరుసటి రోజు ఉదయం, పులియబెట్టిన రాగి జావలో అవసరమైనంత పెరుగును కలిపి, కొద్దిగా నీటిని చేర్చుకొని తాగాలి. దీనిని కొంచెం చిక్కగా తీసుకోవడం మంచిది. రుచి కోసం ఉల్లిపాయలు లేదా పోపు (తాలింపు) వేసుకొని కూడా తినవచ్చు. పోపులో కరివేపాకు, పసుపు (యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కోసం) కూడా కలుపుకోవచ్చు. రాగి జావ మాత్రమే కాకుండా, ఇతర మిల్లెట్స్ (సజ్జలు, జొన్నలు, కొర్రలు) తో కూడా ఇదే పద్ధతిలో అంబలి తయారు చేసుకోవచ్చు. ఇది మొత్తం ఆరోగ్యం, కొవ్వు తగ్గడానికి తోడ్పడుతుంది. మట్టి కుండలు లేదా ఇనుప కడాయి వంటి సంప్రదాయ పాత్రలలో వంట చేయడం వల్ల వాటిలోని పోషక గుణాలు ఆహారానికి చేరి ఆరోగ్యానికి మంచిది. ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేటి కాలంలో, యోగా, వాకింగ్, సరళమైన ఆహారపు అలవాట్లను అనుసరించడం వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. ఇది రుచిగా ఉండటమే కాకుండా, శరీరానికి చలువ చేస్తుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

జీనైట్ షిఫ్ట్‌ల్లో పనిచేస్తున్నారా - ఈ జాగ్రత్తలు అవసరమంటున్న నిపుణులు!

నైట్ షిఫ్ట్ లతో ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం - జీవనశైలిలో మార్పు తప్పనిసరని సూచన!



మారుతున్న కాలంతోపాటు జీవనశైలి, ఉద్యోగ వేళల్లో కూడా మార్పులు వస్తున్నాయి. దీంతో ఇష్టమున్నా లేకపోయినా ఉద్యోగ రీత్యా కొంతమంది నైట్ షిఫ్టుల్లో పనిచేయక తప్పదు. వాస్తవానికి, వీళ్ల దినచర్య సాధారణ షిఫ్టులున్న వాళ్ల కంటే భిన్నంగా ఉంటుంది. అయితే, నైట్ షిఫ్టులతో కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వాటి ప్రభావం మనపై పడకుండా ఉండాలంటే జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పులేంటో ఇప్పుడు తెలుసుకుందాం! నిద్రకు దూరం : మనం ఆరోగ్యవంతులుగా ఉండడానికి నిద్ర చాలా అవసరం. రోజంతా పనిచేసి అలసిన శరీరానికి నిద్రతో విశ్రాంతి దొరుకుతుందంటున్నారు నిపుణులు. దీనివల్ల ఒత్తిళ్లు దూరమై మన శరీరం తిరిగి పునరుత్తేజితమవుతుందని చెబుతున్నారు. కానీ, నైట్ షిఫ్ట్‌లో పని చేసేవారు క్రమంగా సహజమైన నిద్రకు దూరమవుతుంటారని పేర్కొంటున్నారు. దీనివల్ల వారిలో నిద్రలేమి సమస్య మొదలై, క్రమంగా అది పలు శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. రొమ్ము క్యాన్సర్ : పగలు పనిచేసే మహిళలతో పోలిస్తే రాత్రిపూట పనిచేసే మహిళలకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. ఇది క్రమంగా తప్పకుండా రాత్రి వేళల్లో పనిచేసే వారితో పాటు వారానికోసారి నైట్ షిఫ్ట్ లలో పనిచేసే వాళ్లకూ వర్తిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డిప్రెషన్ : మిగతా వాళ్లతో పోలిస్తే నైట్ షిఫ్ట్ లలో పని చేసేవారు ఎక్కువగా మానసిక ఒత్తిడికి లోనవుతుంటారని నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమి, సామాజిక జీవితానికి దూరంగా ఉండడం కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ తో సమయం గడపలేకపోవడం మొదలైన కారణాల వల్ల వాళ్లు ప్రశాంతంగా ఉండలేరని అంటున్నారు. తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతుంటారని పేర్కొంటున్నారు. దీనివల్ల వారిలో ఒంటరితనం, మానసిక అలసట, డిప్రెషన్ లాంటివి పెరుగుతాయని తెలియజేస్తున్నారు. గుండె జబ్బులు : నిద్ర కేవలం విశ్రాంతి కోసమే కాదు. ఆ నిద్రలోనే రక్తనాళాలు స్వయంగా రిపేర్ చేసుకుంటాయట. ఈ క్రమంలో రాత్రిపూట ఎక్కువసేపు మేల్కొని ఉండడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా జరగదని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రభావం గుండె ఆరోగ్యంపై పడుతుందని హెచ్చరిస్తున్నారు. పని ఒత్తిడి, అధిక పని గంటలు, నైట్ షిఫ్ట్ ల కారణంగానే గుండెపోటుతో మరణించిన వారు అధిక సంఖ్యలో ఉన్నారని ఔనూ పేర్కొందివిటమిన్ డి కి దూరం : సూర్మరశ్మి ద్వారా మన శరీరానికి విటమిన్ డి సమృద్ధిగా లభిస్తుంది. ఇది మన ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. ఈ క్రమంలో మిగతా వారితో పోలిస్తే నైట్ షిఫ్ట్ లో పనిచేసే వాళ్లపై సూర్యరశ్మి పడడం తక్కువగా ఉంటుంది. ఫలితంగా, వాళ్ల శరీరంలో క్యాల్షియం శాతం తగ్గడంతో పాటు వివిధ రకాల క్యాన్సర్లకూ దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక సమస్యలు : నైట్ షిఫ్ట్ లలో పనిచేసేవారు వివిధ రకాల ఆరోగ్య సమస్యల బారిన పడుతుంటారు. ఈ క్రమంలో జీవక్రియల పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. దీంతో శరీరంలో ఇన్సులిన్, రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్లో ఊహించని మార్పులు చోటు చేసుకుంటాయని అంటున్నారు. అలాగే, హార్మోన్ల అసమతుల్యత వల్ల డయాబెటిస్, ఒబెసిటీ లాంటి దీర్ఘకాలిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేస్తున్నారు. ఇలా నైట్ షిఫ్ట్ లో పనిచేయడం వల్ల ఇంకెన్నో శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు.. ఈ క్రమంలో ఆరోగ్యపరంగా ఏ మాత్రం తేడా కనిపించినా అశ్రద్ధ చేయకుండా వెంటనే సంబంధిత డాక్టర్ ను సంప్రదించడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇవి పాటించండి : ఉద్యోగరీత్యా నైట్ షిఫ్ట్ లలో పనిచేసేవాళ్లు తమ ఆరోగ్య విషయంలో, జీవనశైలిలో పరంగా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. నైట్‌షిఫ్ట్ ముగిసిన తర్వాత గోరువెచ్చటి నీటితో స్నానం చేసి హాయిగా విశ్రాంతి తీసుకోమంటున్నారు నిపుణులు. షిఫ్ట్ టైం బట్టి మీ భోజన సమయాలను సరైన విధంగా ప్లాన్ చేసుకోమని చెబుతున్నారు. రోజూ క్రమం తప్పకుండా ఆ వేళల్లోనే భోజనం చేయడం అలవాటు చేసుకోమని సూచిస్తున్నారు. దీంతో శరీరం నెమ్మదిగా ఈ పద్ధతికి అలవాటు పడుతుందని పేర్కొంటున్నారు. మీరు తీసుకునే ఆహారంలో ప్రొటీన్ల శాతం ఎక్కువగా ఉండేలా చూసుకోమంటున్నారు. ఇందుకోసం తాజా పండ్లు, కూరగాయలు, గుడ్లు తీసుకుంటే మేలట. భోజనం చేయకుండా ఖాళీ కడుపుతో పడుకోవడం మంచిది కాదంటున్నారు. ఆకలిగా అనిపించకపోతే కనీసం ఒక గ్లాసు పాలు తాగి పడుకోవడం మంచిదట. దీనివల్ల సులభంగా నిద్ర పడుతుందని చెబుతున్నారు. నైట్ షిఫ్ట్ ల్లో కాఫీ లేదా టీ, కూల్ డ్రింక్స్ లాంటివి తాగడం తగ్గించాలని పేర్కొంది. వాటికి బదులు కాఫీ బ్రేక్స్ లో తాజా పండ్ల రసాలు తాగడం అలవాటు చేసుకోవాలట. క్రమం తప్పకుండా యోగా, వ్యాయామం, ధ్యానం మొదలైనవి చేయడం ద్వారా అటు శారీరకంగా, ఇటు మానసికంగా శక్తిని పొందుతారని తెలియజేస్తున్నారు. వీకెండ్స్ ల్లో మీ సమయాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కేటాయించమంటున్నారు. దీని ద్వారా మానసిక ఒత్తిడి నుంచి మీకు కాస్త విశ్రాంతి లభిస్తుందని తెలియజేస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

రాయ్ లక్ష్మి బీచ్ గ్లామర్..
నెటిజన్లకు విజువల్ ట్రీట్!



మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు.

సౌత్ ఇండియన్ సినిమా గ్లామర్ క్వీన్, 'రత్తాలు' ఫేమ్ రాయ్ లక్ష్మి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన హాట్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ భామ, తాజాగా స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసింది. వెకేషన్ మూడ్‌లో ఉన్న లక్ష్మి, తన పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తోంది. కేవలం గంటల్లోనే ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారి ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం. వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ఓనింగ్ ది మోమెంట్: రాయ్ లక్ష్మి ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో దిగిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు, నేను మాత్రమే.. ఈ క్షణాన్ని ఆస్వాదిస్తూ అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ఆమె చూపులు, ఆ గ్లామర్ చూస్తుంటే కుర్రాళ్లకు నిద్రపట్టడం కష్టమే అనిపిస్తోంది. ఎప్పటిలాగే తన స్టైలిష్ లుక్స్‌తో తనేంటో మరోసారి నిరూపించుకుంది. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్: తెలుగు ప్రేక్షకులకు రాయ్ లక్ష్మి అనగానే ముందుగా గుర్తొచ్చేది 'ఖైదీ నెంబర్ 150'లోని 'రత్తాలు రత్తాలు' సాంగ్. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె వేసిన స్టెప్పులు థియేటర్లను ఊపేశాయి. అలాగే పవన్ కళ్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్'లో కూడా స్పెషల్ సాంగ్‌తో అలరించింది. కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే కాకుండా, 'కాంచనమాల కేబుల్ టీవీ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తన నటనతోనూ మెప్పించింది. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ అండ్ డ్యాన్స్ అంటే రాయ్ లక్ష్మి పేరే వినిపిస్తుంది. ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్! ఫిట్‌నెస్ రహస్యం.. 30 ప్లస్‌లోనూ అదే అందం: రాయ్ లక్ష్మికి ప్రస్తుతం 36 ఇయర్స్, కానీ ఆమెను చూస్తుంటే ఇరవై ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె ఫిట్‌నెస్ పట్ల తీసుకునే జాగ్రత్తలే అందుకు కారణం. నిత్యం యోగా, జిమ్ వర్కవుట్స్ చేస్తూ తన బాడీని చాలా పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే ఆమె ఏ డ్రెస్ వేసినా, ముఖ్యంగా బికినీ ఫోటో షూట్‌లు చేసినా అవి ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతుంటాయి. టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండటానికి ఇదే ప్రధాన కారణం. సోషల్ మీడియా క్వీన్: మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు. తన వెకేషన్ ఫోటోలను చూసి నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. "నిజమైన బికినీ క్వీన్ అంటే నువ్వే" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తున్న మన 'రత్తాలు'కు త్వరలోనే మరిన్ని క్రేజీ ఆఫర్లు రావాలని మనమూ కోరుకుందాం.



బెల్లంకొండ శ్రీనివాస్ పెళ్లి డేట్ ఫిక్స్? ఎప్పుడంటే?

ఇదిలా ఉండగా.. వివాహం ఈ నెల 29న హైదరాబాద్ లో జరగనుందట. నగరంలోని వారి ప్రైవేట్ ఫామ్ హౌస్ లో సాయి శ్రీనివాస్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టాలీవుడ్ లో మరో శుభవార్త చక్కర్లు కొడుతోంది. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన వ్యక్తిగత జీవితంలో కొత్త ఛాప్టర్ కు రెడీ అవుతున్నారు. ఆయన వివాహం గురించి గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలకు ఇప్పుడు స్పష్టత వచ్చింది. తాజాగా అందిన సమాచారం ప్రకారం.. ఆయన నిశ్చితార్థం ఈ నెల 5న తిరుమలలో జరగనుంది. తిరుమలలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో సాయి శ్రీనివాస్ ఎంగేజ్మెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యే ఆ వేడుకతో వివాహ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. నిశ్చితార్థం తర్వాత వివాహ వేడుకలు గ్రాండ్ నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. వివాహం ఈ నెల 29న హైదరాబాద్ లో జరగనుందట. నగరంలోని వారి ప్రైవేట్ ఫామ్ హౌస్ లో సాయి శ్రీనివాస్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. వివాహానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే శ్రీనివాస్ తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ అన్ని ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మొదలుపెట్టారని వినికిడి. ఇటీవలే సాయి శ్రీనివాస్ రోకా వేడుక సాదాసీదాగా కుటుంబ సభ్యుల మధ్య జరిగింది. సాయి శ్రీనివాస్ కు కాబోయే వధువు పేరు కావ్య రెడ్డి. హైదరాబాద్ కు చెందిన ఆమెకు సినీ రంగంతో ఎలాంటి సంబంధం లేదని సమాచారం. ఆమె ప్రముఖ న్యాయవాది కుమార్తెగా తెలిసింది. కొంతకాలంగా వీరిద్దరూ పరస్పరం పరిచయం పెంచుకుని ప్రేమలో ఉన్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు ఇరువైపుల కుటుంబ సభ్యుల అంగీకారంతో ఒక్కటవుతున్నారట. అయితే అల్లుడు శీను చిత్రంతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన సాయి శ్రీనివాస్.. ఆ తర్వాత జయ జానకి నాయక వంటి యాక్షన్ సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే రాక్షసుడు వంటి థ్రిల్లర్ తో నటుడిగా తన ప్రతిభను మరోసారి నిరూపించారు. కమర్షియల్, యాక్షన్, థ్రిల్లర్ జానర్లలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో పలు ప్రాజెక్టులు ఉన్నాయి. హైందవ, టైసన్ నాయుడు వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా గడుపుతున్నారు. ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్! కెరీర్ పరంగా బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. వివాహానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పాటు సినీ ప్రముఖులు కూడా వేడుకల్లో పాల్గొనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా శ్రీనివాస్ వివాహం ఇటీవలి కాలంలో టాలీవుడ్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన వేడుకల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.

ట్రెండింగ్ లో సమంత..
ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్!

రీసెంట్‌గా ఒక చిన్న పాప సమంతతో ఫోన్లో మాట్లాడుతున్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

స్టార్ హీరోయిన్ సమంత సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో మనందరికీ తెలిసిందే. తాజాగా ఒక చిన్న పాపతో సామ్ మాట్లాడిన క్యూట్ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. గతంలో ఒక మహిళా టైలర్ తన ప్రమోషన్ కోసం సమంత, సుమల ఫోన్ కాల్ సంభాషణను వాడగా, ఇప్పుడు ఈ చిన్నారి వీడియో సమంతను సైతం కట్టిపడేసింది. ఆ పాప ముద్దు ముద్దు మాటలకు ముగ్ధురాలైన సామ్, స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఆ పాప ముద్దు మాటలు.. సామ్ ఫిదా: రీసెంట్‌గా ఒక చిన్న పాప సమంతతో ఫోన్లో మాట్లాడుతున్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో సమంత ఆ పాపను తన ఇంటికి రమ్మని పిలవడం, దానికి ఆ చిన్నారి "మా అమ్మను అడిగి వస్తాను" అని చెప్పడం భలే గమ్మత్తుగా ఉంది. ఈ క్యూట్ సంభాషణ సమంత దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా సెలబ్రిటీలు ఇలాంటివి పెద్దగా పట్టించుకోరు కానీ, ఆ పాప అమాయకత్వం నచ్చడంతో సామ్ వెంటనే తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసి ప్రశంసలు కురిపించింది. ఆ స్టార్ హీరోయిన్ గుర్తింపు దక్కడంతో ఆ చిన్నారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. డబ్బింగ్ మోడ్ లో 'మా ఇంటి బంగారం': ఇక సినిమాల విషయానికి వస్తే, సమంత ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తోంది. నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిపోయింది, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా డబ్బింగ్ పనులు కూడా ప్రారంభించినట్లు మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. సమంత తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెబుతుండటంతో ఆ క్యారెక్టర్ ఎమోషన్స్ ఇంకా బాగా పండుతాయని చిత్ర యూనిట్ నమ్ముతోంది. ఓ బేబి' కాంబో మ్యాజిక్.. మే 15న రిలీజ్: గతంలో సమంత, నందినీ రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన 'ఓ బేబి' ఎంతటి విజయాన్ని అందుకుందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో 'మా ఇంటి బంగారం' పై క్యూరియాసిటీ నెలకొంది. ఇక ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, సీనియర్ నటి గౌతమి కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంతోష్ నారాయణన్ అదిరిపోయే సంగీతాన్ని అందిస్తున్నారు.ఇక అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు గుండెకు హత్తుకునే బలమైన ఎమోషన్స్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. సమ్మర్ కానుకగా మే 15న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. సమ్మర్ లో సామ్ సందడి: మొత్తానికి సమంత అటు సోషల్ మీడియాలో తన క్యూట్ పోస్ట్‌లతో, ఇటు సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతోంది. 'మా ఇంటి బంగారం' టీజర్ మరియు సమంత లుక్స్ చూస్తుంటే ఈసారి బాక్సాఫీస్ వద్ద సామ్ మ్యాజిక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. సమంత సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పై వస్తున్న సినిమా కావడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. మరి మే 15న థియేటర్లలో ఈ 'బంగారం' ఎలాంటి వసూళ్లను రాబడుతుందో వేచి చూడాలి. సమ్మర్ సెలవుల్లో ఫ్యామిలీతో కలిసి చూసే పక్కా ఎంటర్టైనర్ కాబోతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

దళపతి విజయ్ యుద్ధం ఇప్పుడే మొదలైందా?

దీనిపై ఇప్పుడు సీబీఐ విచారణ జరుగుతోంది. ఇంకా ఈ కేసు ఎటూ తేలలేదు. విజయ్ మాత్రం వరుసగా పిలిచిన ప్రతి సారి హాజరవుతూ వస్తున్నాడు.

సమాజంలో పేరు, పాపులారిటీ, పలుకుబడి ఉన్నవాళ్లు, ముఖ్యంగా సినిమా స్టార్లు రాజకీయాల్లోకి వస్తున్నారంటే ఉండే హంగామా..అప్పటి వరకు రాజకీయాల్లో ఉన్న పార్టీలు చేసే రచ్చ అంతా ఇంతా కాదు. ఇది తమిళ రాజకీయాల్లో ఎంజీఆర్, జయలలిత, తెలుగు దేశం పార్టీని స్థాపించి స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకున్న సమయంలోనూ.. ప్రజారాజ్యం పార్టీని ప్రారంభించి చిరంజీవి ఎంట్రీ ఇవ్వాలనుకున్న టైమ్‌లోనూ..పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన టైమ్‌లోనే ఇదే జరిగింది. వీరంతా రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకున్న సమయంలో వీళ్లపై బురద చల్లని రాజకీయ పార్టీ లేదు. రాజకీయ నాయకుడు లేడు. కారణం భయం. ఎక్కడ తమని మించి పోయి ఏళ్లుగా గూడుకట్టుకున్న పార్టీలని పాతరేస్తారేమోననే భయం. తమిళనాట స్టార్ హీరో దళపతి విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్న వేళ కూడా ఇదే తంతు రిపీట్ అవుతోందనే చర్చ జరుగుతోంది. దీనికి విజయ్ పార్టీ ప్రచార సభల్లో జరుగుతున్న సంఘటనలు కూడా ఆజ్యం పోస్తున్నాయి. విజయ్ టీవీకే పార్టీని ప్రకటించి భారీ బహిరంగ సభని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఎట్టకేలకు యష్ స్టార్‌డమ్‌ని ఒప్పుకున్న హిందీ స్టార్ పార్టీ ప్రకటన అనంతరం అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తడం తెలిసిందే. ఆ తరువాత కరూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో ఘోరం జరిగింది. కెపాసిటీకి మించి అభిమానులు భారీ స్థాయిలో పాల్గొనడంతో అక్కడ సెక్యూరిటీ చేతులెత్తేసింది. ఫలితం 40 మందికి పైగా నిండు ప్రాణాలు బలయ్యాయి. అభిమానులతో పాటు దారిలో వెళుతూ వెళుతూ విజయ్ కనిపించగానే చూడాలనే ఉత్సాహంతో అక్కడికి చేరిన వారు కూడా మృత్యువాతపడటం అందరిని కలిచివేసింది. దీనిపై ఇప్పుడు సీబీఐ విచారణ జరుగుతోంది. ఇంకా ఈ కేసు ఎటూ తేలలేదు. విజయ్ మాత్రం వరుసగా పిలిచిన ప్రతి సారి హాజరవుతూ వస్తున్నాడు. పార్టీ జెండాపై వివాదం. దీనిపై కొన్ని రోజులు వివాదం నడిచింది. ఇక విజయ్ నటించిన –జన నాయగన్– చుట్టూ సెన్సార్ వివాదం తలెత్తడం..సినిమా రిలీజ్‌కు రెడీగా ఉన్నా గత మూడు నెలలుగా రిలీజ్‌కు నోచుకోకపోవడం. దీని వెనుక తనని ఇబ్బంది పెట్టాలనే కుట్ర కోణం ఉందని విజయ్ బాహాటంగానే స్టెట్మెంట్ ఇవ్వడం సంచలనం సృష్టించింది. ఇవన్నీ ఒకెత్తయితే భార్య సంగీత తన నుంచి విడాకులు కోరుతూ చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టుని ఆశ్రయించడం సంచలనంగా మారింది. అంతే కాకుండా విడాకులు మంజూరు అయ్యేంత వరకు తనని విజయ్ ఇంటిలోనే ఉండేలా చూడాలని సంగీత మరో పిటీషన్ వేయడం. అదే సమయంలో త్రిషతో కలిసి విజయ్ చెన్నైలో ఓ పెళ్లి రిసెప్షన్‌లో పాల్గొనడంతో వివాదం మరో మలుపు తిరిగింది. తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు విజయ్, త్రిషల బంధంపై సంచలన వ్యాఖ్యలు చేయడం, త్రిష ఇంటిని వీడి విజయ్ బయటికి రావాలని సంచలన ఆరోపణలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఏప్రిల్‌లో జరగనున్న తమిళనాడు ఎన్నికల్లో విజయ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే తన టీవీకే పార్టీ అత్యధిక సీట్లని గెలిస్తేనే విజయ్‌కి ప్రశాంతత లేదంటే గెలిచిన పార్టీ విజయ్‌ని టార్గెట్ చేయడం ఖాయమని,విజయ్ అసలు యుద్ధం ముందుందని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. మరి విజయ్ కూడా దీనికి రెడీగానే ఉన్నట్టుగా కనిపిస్తున్నాడు.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176